వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
ఆదివారం 28, జూలై 2024 | 16 పేజీలు




# అనుక్షణం.. అప్రమత్తం....

**అత్యవసర పరిస్థితులలో డయల్ 100కి సమాచారం ఇవ్వండన్న ఎస్పీ డా॥ శబరీష్**

2లో..



**ములుగు క్రైమ్, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలో భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేస్తూ అధి కారులు అప్రమత్తంగా ఉండాలని అధి కారులను ఆదేశించారు. ఈ క్రమంలో

# జలదిగ్భందంలో గిరిజన పల్లెలు



- లోతట్టు ప్రాంతాల్లో బిక్కు బిక్కుమంటున్న గిరిజనం
- అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు
- లోతట్టు ప్రాంతాల్లో పర్యటించిన కలెక్టర్
- ముంపు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్న అధికారులు

వివరాలు 2లో..

**ములుగు జిల్లా, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురిసిన ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజనం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నిత్యవసరాలు, వైద్యం కోసం పరితపిస్తున్నారు. వాజేడు, వెంకటా పురం, కన్నాయిగూడెం, ఏటూరునాగారం మండలాల లోని కొన్ని గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోవడంతో అత్యవసర సమయంలో ఊరు దాటి వెళ్లలేని దుస్థితి నెలకొంది. సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) ఏలూరునాగారం పరిధిలోకి వచ్చే వాజేడు, వెంకటపురం, కన్నాయిగూడెం, ఏటూరునాగారం మండలాలలోని ఏజెన్సీ ప్రాంతాల్లో పది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. అదివాసీ గిరిజనుల గ్రామాలకు అనుసందానం










# స్థానిక 'పోరు' పై తర్జన బర్జన

2లో..



**సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటనతో పల్లెల్లో పంచాయతీ ఎన్నికల సందడి**

**బీసీ కుల గణన జరిగేనా...?**

- ఆశల పల్లకిలో రేసు గుర్రాలు
- నవంబర్‌లోనా... డిసెంబర్‌లోనా..?
- గ్రామ చావడీల మధ్య జోరందుకుంటున్న చర్చ

**హన్మకొండ జిల్లా బ్యూరో- ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలకు సిద్ధం కావాలని ఇటీవలనే సంబంధిత అధికారులకు సీఎం










# స్థానిక 'పోరు' పై తర్జన బర్జన

మొదటి పేజి తరువాయి

రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. కాగా తెలంగాణ రాష్ట్రంలో బీసీ కుల గణన తర్వాతనే స్థానిక ఎన్నికలు జరుపుతామని బీసీలకు రిజర్వేషన్లు పెంచుతామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో అధికారులు తర్జనా భర్జనా పడుతున్నారు. రాష్ట్రంలో కుల గణన చేపట్టడంతో పాటు ఓటర్ల తుది జాబిత ప్రకటించాక రిజర్వేషన్ల ఖరారు తదితర అంశాలపై ఉన్నతాధికారులు నివేధికలు తయారు చేయాలని సీఎం ప్రకటణతో తెలంగాణ రాష్ట్రంలోని పల్లెల్లో పంచాయతీ ఎన్నికల సందడి నెలకొంది. స్థానిక పోరులో పోటీ చేయాలనుకునే ఆశావాహుల సంఖ్య అధికార కాంగ్రెస్ పార్టీలో, గ్రామాల్లో రోజు రోజుకు పెరుగుతుంది. డిసెంబర్‌లోపు ఎన్నికలకు పోవాలన్న సాధ్య అసాధ్యాలపై ఉన్నతాధికారులు మల్ల గుల్లాలు పడుతున్నారు. స్థానిక ఎన్నికల్లో గత రెండు పర్యాయాలు 2014, 2018లో పోరులో బీసీలకు కేవలం 23 శాతం మాత్రమే రిజర్వేషన్లను కేటాయించారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బీసీలకు 33 శాతం ఉన్న రిజర్వేషన్లు తగ్గించడంతో బీసీ సంఘాలు, బీసీ మేధావులు స్థానిక కోటాలో తమ వాటా తగ్గుతుందని పాలకులకు మొర పెట్టుకుంటున్నారు. కాగా గత డిసెంబర్‌లో జరిగిన ఎన్నికల్లో రాష్ట్రంలో బీసీ కుల గణన చేపడుతామని 43 శాతం బీసీలకు రిజర్వేషన్లు కేటాయిస్తామని రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చిన సందర్భంగా అదే అమలు చేయాలని బీసీ కుల గణన చేపట్టినాకానే స్థానిక పోరుకు పోవాలని తెలంగాణ రాష్ట్రంలోని బీసీ సంఘాలు బహుజనులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు పైగా కావస్తున్నప్పటికి స్థానికంగా సర్పంచ్‌లు స్పెషల్ అధికారుల పాలన గాడితప్పిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కాగా సచివలయంలో శుక్రవారం జరిగిన స్థానిక పోరుపై చర్చలో సీఎం రేవంత్‌రెడ్డి బీసీ కమీషన్‌ను మాత్రం నివేదిక తయారు చేయాలని కుల గణనపై స్పష్టత ఇవ్వాలని రాష్ట్ర బీసీ కమీషన్‌ను సైతం ఆదేశించారు. ఎటు లేదన్న బీసీ కుల గణన చేపడితే కనీసం ఆరు మాసాలకు పైగా సమయం పడుతుందని అతి త్వరలో ఎన్నికలు జరుపాలని సీఎం ఒక పక్క ఆదేశించడంతో అధికారులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఓటరు తుది జాబితా విడుదలకే సుమారు మూడు నెలలు పట్టవచ్చునని బీసీ కుల గణన చేపడితే మరో మూడు నెలలు పట్టవచ్చునని ఇలా అయితే డిసెంబర్‌లోనే, జనవరి నూతన సంవత్సరంలోనా ఎన్నికలు ఉంటాయా.. లేక పాత రిజర్వేషన్ల ప్రకారమే ప్రభుత్వం ఎన్నికలకు పోతే నవంబర్ లేదా డిసెంబర్ లోపే ఎన్నికలు జరుగవచ్చుననే ఊహాగాణాలు వెలువడుతున్నాయి. మాట తప్పని మడమ తిప్పము అన్న సీఎం రేవంత్‌రెడ్డి మరి స్థానిక పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు న్యాయం చేసేనా లేదా 33 శాతమైనా రిజర్వేషన్లు కల్పిస్తారా అనే అనుమానాలు బీసీ సంఘాలు వెలిబుచ్చుతున్నాయి. ఏదేమైనా శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి చేసిన స్థానిక పోరు ప్రకటణపై పల్లెల్లో ఎన్నికల కోలాహాలం కొట్టస్తుంది. మరి ఎన్నికలు జరుగనున్నాయో వేచి చూడాల్సిందే.

# అనుక్షణం....అప్రమత్తం....

మొదటి పేజి తరువాయి



ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న వాజేడు మండలంలోని టేకులగూడెం, కృష్ణాపురం, ఏటూరునాగారం మండలంలోని రామన్నగూడెం పుష్కర్ ఘాట్ వద్ద జిల్లా ఎస్పీ డా॥ శబరీష్, ఐపిఎస్ వరద ఉధృత్తిని పరిశీలించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఇప్పటికే వాగులు వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ జిల్లాలోని లోతట్టు ప్రాంతాలలో పర్యటించి స్థానిక అధికారులతో ప్రస్తుత పరిస్థితులపై చర్చించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని అత్యవసరమైతే వారిని వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని తెలియజేశారు. యన్.హెచ్. 163 తెలంగాణ నుండి భూపాలపట్నం చత్తీష్‌ఘడ్ వెళ్లే రాకపోకలకు అంతరాయం కలిగించిన కడెకల్ వంతెన వద్ద వరద తీవ్రతను ఎస్.పి పరిశీలించారు. అనుకొని విధంగా వరద తీవ్రత పెరిగితే ప్రమాదానికి గురయ్యే గ్రామాల వివరాలను ఎస్‌పి అడిగి తెలుసుకున్నారు. అధికారులందరు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని వరద తీవ్రతను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని అత్యవసరమైతే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వెంటనే తరలించాలని సూచించారు. భారీ వర్షాలు కురుస్తున్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ప్రమాదం అనిపిస్తే వెంటనే డయల్ 100 ద్వారా పోలీసు వారికి సమాచారం అందించాలని సురక్షిత లేదా ఎత్తైన ప్రాంతాలకు వెళ్లాలని ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ ఏటూరునాగారం శివమ్ ఉపాధ్యాయ ఐపిఎస్, సిఐ ఏటూరునాగారం శ్రీనివాస్, ఎస్ఐ ఏటూరునాగారం తాజుద్దిన్, ఎస్ఐ పేరూరు కృష్ణ ప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జలదిగ్భందంలో గిరిజన పల్లెలు

మొదటి పేజి తరువాయి

చేసే రోడ్డు నీట మునగడంతో బాహ్య ప్రపంచంతో సంబంధాలు కల్పోయి బిక్కుబిక్కుమంటు కాలం వెలదీస్తున్నారు. వెంకటాపురం నుండి భద్రాచలం వైపు వెళ్లే రహదారిలో వెంకటాపురం నుండి కుక్కతోగు వంతెన, అలుబాక, కొండాపురం వంతెన, రాళ్లవాగు ఇంక అనేక వాగులుపై వంతెనలు మునిగిపోవడంతో, వెంకటాపురం నుండి భద్రాచలంకు రాకపోకలు స్తంభించి పోయాయి. వెంకటాపురం సమీపంలోని బల్లకట్టు వాగు వంతెన నీట మునిగి పోయింది. ఆలుబాక, వీరభద్రారం వద్ద వాగులు వంతెనలు వరదలో మునిగిపోయాయి. వెంకటాపురం నుండి భద్రాచలం చర్ల ప్రాంతాలకు వెళ్లే ప్రయాణీకులు వాహనదారులు, వెంకటాపురం మండలంలోని జగన్నాధపురంపై జంక్షన్ నుండి ఏటూరునాగారం, మంగపేట మీదుగా మణుగూరు ప్రాంతాల గుండా ప్రయాణాలు సాగిస్తున్నారు. వరంగల్ నుండి ఏలూరునాగారం మీదుగా బీజాపూర్ ఎన్‌హెచ్ 163 రహదారిపై టేకులగూడెం వద్ద గోదావరి వరద ముంచెత్తటంతో గత నాలుగైదు రోజులుగా రాకపోకలు స్తంభించి పోవడంతో నాలుగు రోజులుగా రోడ్డుపైనే వాహనాలు నిలిచి ఉన్నాయి. వెంకటాపురం మండలం పాత్రపురం పంచాయతీ లక్ష్మీపురం గ్రామంలో బల్లకట్టు వాగు వరద నీరు పోటెత్తడంతో లక్ష్మీపురం గ్రామం చుట్టూ గోదావరి వరద నీరు చుట్టూ ముట్టడంతో ఈ గ్రామానికి రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి. పాత్రాపురం గ్రామానికి వెళ్లే దారిలో ఉన్న పులిబొందల వాగు వంతెన వరదల్లో మునిగిపోవడంతో



గుట్టల నుండి తిరుగుతూ పాత్రాపురం వచ్చి నిత్యవసరాలు కొనుగోలు చేస్తున్నారు. వైద్య ఆరోగ్యశాఖ రికార్డుల ప్రకారం లక్ష్మీపురం గ్రామంలో గర్భిణీ స్త్రీ ఒకరు మాత్రమే ఉన్నారని నమోదయింది. లోతట్టు ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు వరద పరిస్థితిని తెలియపరుస్తూ రక్షణ చర్యలు చేపట్టే విధంగా గ్రామాల్లోని ఆదివాసి పెద్దలు చందా కృష్ణయ్య, బాడిస బాబు చరవాణిల ద్వారా సమాచారాన్ని రెవెన్యూ పోలీసు అధికారులకు అందిస్తున్నారు. పాలెం ప్రాజెక్టు 4 గేట్లు తెరవటంతో బల్లకట్టు వాగు



సమీపంలోనే ఉన్న లక్ష్మీపురం గ్రామం వాగు ఉధృతి గోదావరి ఉధృతి కారణంగా లక్ష్మీపురం గ్రామాన్ని వరద నీరు చుట్టుముట్టింది. ఇలాంటి వరదలు, వాగులు ఎంతో కాలం నుంచి చూస్తున్నామని, గ్రామ ఆదివాసీల చరవాణి ద్వారా తెలిపారు. ఇప్పటివరకు వరదల వల్ల ఎటువంటి భయం లేదని, వరదలు ఇంకా పెరిగితే ప్రభుత్వ అధికారుల సహాయం తీసుకుంటామని రెయింభవళ్ళు అప్రమత్తంగా ఉంటున్న లక్ష్మీపురం ఆదివాసీలు చరవాణీల ద్వారా తెలిపారు.

**లోతట్టు ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలి.**

**జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్.**

శనివారం కన్నాయిగూడెం మండలం కంతనపల్లి 2వ లోలెవల్ వంతెన, గోవిందరావుపేట మండలంలోని రాఘవపట్నం దయ్యాల వాగు వరద ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా నిరంతరాయంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను ముందస్తుగా పునరావాస కేంద్రాలకు తరలించాలని కలెక్టర్ సూచించారు. పునరావాస



కేంద్రాల్లో ప్రజలకు అన్ని ఏర్పాట్లు కల్పించాలని అధికారులను సూచించారు. గోదావరికి ఎగువ నుండి వచ్చే వరదకు వాగులు వంకలన్నీ ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో తహశీల్దార్‌లు, ఎంపిడివోలు తమ మండల పరిధిలోని రోడ్లు గ్రామాలు జలమయమయ్యే ప్రాంతాలలో ప్రజలకు అందుబాటులో వుంటూ, ఎటువంటి ఆటంకాలు కలగకుండా తక్షణమే పర్యవేక్షించి ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వాగుల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డ్‌లు పెట్టాలన్నారు. అధికారులు 24 గంటలు అందుబాటులో ఉండి సేవలు అందించాలని కోరారు జిల్లాలో ఎక్కడైనా వదర ఉధృతితో రోడ్లు తెగిపోయిన, ఉధృతంగా ప్రవహించేనా అక్కడికి ఆ గ్రామ ప్రజలు వెళ్లవద్దని రెండు దిక్కులా బారికేడ్లు, ప్లాస్టిక్ కోన్స్, త్రెడ్ మరే ఇతర పరికరాలు ఏర్పాటు చేసే ప్రమాదాల భారీన పడకుండా చూడాలన్నారు. గ్రామాల్లో పంచాయితీ సెక్రటరీలు తమ పరిధిలోని చెరువుల నీటి మట్టాలను గమనిస్తూ ప్రజలకు అప్రమత్తం చేయాలన్నారు. గ్రామాల్లో పంచాయితీ కార్యదర్శులు తక్షణమే పారిశుద్ధ్య, కార్యక్రమాలను ప్రారంభించి క్లోరినేషన్ చర్యలు చేపట్టాలన్నారు. గ్రామ స్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, ఏఎన్‌ఎంలు, ఆశాలు, ఐకేపీ, సీసీలు క్షేత్రస్థాయిలో గ్రామాలను సందర్శించి జ్వరాలు, డెంగ్యూ, ఇతర కేసులను గుర్తించి తక్షణమే జాగ్రత్తలు తీసుకొని వైద్య సేవలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సిఫారసు చేయాలన్నారు. పారిశుద్ధ్యం, ఆరోగ్య సమస్యల పరంగా రానున్న 2 రోజులు మరింత క్లిష్టమైనవని



అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని అత్యవసర పరిస్థితులను తన దృష్టికి తేవాలన్నారు. తక్షణ సహాయం కొరకు ఐటిడిఏ ఏటూరు నాగారంలో కంట్రోల్‌రూమ్‌సెల్ నెంబర్ 6309842395, ల్యాండ్ లైన్ నెంబర్ 08717-293246లకు సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. కంట్రోల్ రూమ్‌లో 24 గంటలు అధికారులు, సిబ్బంది పేప్టుల వారిగా ఉంటూ లోతట్టు ప్రాంతాలకు సంబంధించిన ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత శాఖల అధికారుల తక్షణ సహాయ కార్యక్రమాలు చేపడతారని కలెక్టర్ తెలిపారు.

# విరిగిన స్థంభాలు పగిలిన ఇన్సులేటర్లు

## యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ
## గంటలకొద్ది విద్యుత్ అంతరాయం

*గూడూరు, జూలై 27, ప్రభాతవార్త*

స్థంభాలు విరిగి పడేంతా గాలిదుమారం లేకున్నా ఐదారు రోజులుగా కురుస్తున్న వర్షాలకు విద్యుత్ లైన్లపై అంతరాయం ఏర్పడింది. దీంతో మండలంలోని 132/ 33 కెవి సబ్‌స్టేషన్ పరిధిలోని గూడూరు 11 కెవి ఎల్‌టి లైన్స్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఈనెల 26 సాయంత్రం నుండి కొన్ని గంటల పాటు అదే విధంగా శనివారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఈ అంతరాయం చోటు చేసుకుంది. సమస్య ఏర్పడిన వెంటనే స్పందించిన విద్యుత్‌శాఖ అధికారులు, సిబ్బంది యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ పనులు చేపట్టారు. గూడూరు శివారు వడ్డెరగూడెం ప్రాంతంలోని 132/ 33 కెవి సబ్‌స్టేషన్ నుండి గూడూరు సబ్‌స్టేషన్‌కు సరఫరా అయ్యే అనుబంధ విద్యుత్‌లైన్‌లో శుక్రవారం సాయంత్రం రెండు స్థంభాలపై ఇన్సులేటర్లు పేలిపోవడంతో గూడూరు సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలచిపోయింది. విద్యుత్ సిబ్బంది వెంటనే రంగంలోకి దిగి లైన్‌ను పరిశీలించి ఇన్సులేటర్లు పేలిన స్థంభాలను గుర్తించి మరమ్మతులు చేపట్టారు. ఈ ప్రక్రియ కొన్ని గంటల పాటు కొనసాగగా బొద్దుగొండ సబ్‌స్టేషన్ లింక్‌తో రాత్రి 8 గంటలకు విద్యుత్ సరఫరా పునరుద్ధరించారు. ఇదిలా ఉండగా గూడూరులోని ఎస్సీ



కాలనీ సమీపంలోని 33 కెవి లైన్‌పై రెండు స్థంభాలు విరిగిపోవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. విద్యుత్ అధికారుల పర్యవేక్షణలో శనివారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఆరు గంటల పాటు వర్షాన్ని కూడా లెక్కచేయకుండా విద్యుత్ సిబ్బంది, కాంట్రాక్టు కార్మికులు శ్రమించి విరిగిన స్థంభాల స్థానంలో కొత్త విద్యుత్ స్థంభాలను ఏర్పాటు చేసారు. ఆ తర్వాత ఆ లైన్‌లో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. విద్యుత్ లైన్లపై అంతరాయం నేపథ్యంలో శుక్రవారం రాత్రి, శనివారం ఉదయం మహబూబాబాద్ విద్యుత్‌శాఖ ఎస్ఇ నరేష్‌తో సహా పలువురు అధికారులు స్వయంగా పునరుద్ధరణ పనులను పూర్తిస్థాయిలో పర్యవేక్షించడం గమనార్హం. విద్యుత్ సరఫరా పునరుద్ధరణ కొరకు విద్యుత్ అధికారులు స్పందించిన తీరు అభినందనీయం.

## మార్షల్ ఆర్ట్స్‌లో వివేకవర్థిని విద్యార్థుల ప్రతిభ

*కేసముద్రం, జూలై 27, ప్రభాతవార్త*

అంతర్జాతీయ స్థాయి మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో కేసముద్రం వివేకవర్థిని పాఠశాలకు చెందిన విద్యార్థినులు తమ ప్రతిభను ప్రదర్శించారు. పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతంగౌడ్ ఆ వివరాలను విలేకరులకు వెల్లడించారు. హైదరాబాద్‌లో ఈనెల 21నుండి జరిగిన అంతర్జాతీయ కుంగ్‌ఫూ, కరాటే, తైక్వాండో పోటీల్లో తమ పాఠశాల విద్యార్థినులు అందాల వర్షిణి, తోకల సౌమ్యలు ఉత్తమ ప్రతిభ ప్రదర్శించి బంగారు పతకాలు కైవసం చేసుకున్నారని తెలిపారు. ఈమేరకు శనివారం ఆ పాఠశాల ప్రాంగణంలో బంగార పతక విజేతలైన విద్యార్థినులను ఘనంగా సన్మానించి అభినందించారు. కేవలం విద్యా బోధన మాత్రమే కాకుండా క్రీడలపై ఆసక్తి



ఉన్న విద్యార్థులను ఆ దిశగా ప్రోత్సహించడం జరుగుతున్నదని, దీని వల్ల విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో తమ ప్రతిభను ప్రదర్శిస్తున్నారని యాకాంత్‌గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చిర్ర నరేష్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

*కేసముద్రం, జూలై 27, ప్రభాతవార్త*

పట్టణంలోని కిష్టాపురం ప్రాంతానికి చెందిన వృక్షాల లీలాకుమారి, స్టేషన్‌కు చెందిన నబీబ్‌సాబ్ అనారోగ్య కారణాల నేపథ్యంలో మృతి చెందగా వారి కుటుంబాలను సమ్మిగౌడ్ ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మయ్యగౌడ్ శనివారం పరామర్శించారు. మృతులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఎండి రఫీ, మాజీ వార్డు సభ్యురాలు వనపర్తి లలిత, అలీ పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

*కేసముద్రం రూరల్, జూలై 27, ప్రభాతవార్త*




విద్యార్థులందరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి అన్నారు. శనివారం మండలంలోని తాళ్లపూసపల్లి జెడ్పిహెచ్‌ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో వారు పాల్గొని మాట్లాడుతూ ఎటువంటి సమస్య వచ్చినా ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. ముఖ్యంగా విద్యార్థినిలు మహిళా చట్టాలపై అవగాహన కల్పించుకోవాలన్నారు. సమాజం పట్ల బాధ్యతగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మురళీధర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య, పాఠశాల ఉపాధ్యాయ బృందం, కోర్టు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వికలాంగులకు కించపరిచిన ఐఏఎస్ అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలి

### -టిడిపి నియోజకవర్గ బాధ్యులు కందుకూరి నరేష్

*పరకాల, జూలై 27, ప్రభాతవార్త*



అంగవైకల్యము కలిగిన వారు ఐఏఎస్ పదవులకు అర్హులు కాదని తను సామాజిక మాధ్యమాల్లో ట్వీట్ చేసిన విధానాన్ని తప్పు పడుతూ వారి యొక్క వ్యక్తి త్వాన్ని కించపరిచే విధంగా మాట ్లాడి, లోపాలను గుర్తించి అవహేళన చేస్తూ మాట్లాడిన ఐఏఎ ఎస్ అధికారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని వెంటనే సస్పెండ్ చేయాలని కందుకూరి నరేష్ డిమాండ్ చేశారు. ఐఏఎస్ అధికారి మాట్లాడిన విధానాన్ని తానకు తాను పునరాలోచించుకొని తప్పుగా మాట్లాడానని బహిరంగ వికలాంగులకు క్షమాపణలు చెప్పాలని అవిటితనాన్ని, యొక్క జన్యులోపాన్ని అవహేళన చేస్తూ మాట్లాడిన విధానాన్ని మునుముందే ఇలాంటి తప్పులు పునరావృతం కాకుండా ఏ అధికారి ఈ రకంగా నోటి దురుసుతో మాట్లాడకుండా ముఖ్యమంత్రి చొరవ తీసుకొని అందరు సమానులే అని చాటి చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కులాలను, మతాలను వికలాంగులను అవిటితనాన్ని జన్యు లోపాలను గుర్తించి వారిపై అవహేళన చేస్తూ మాట్లాడిన వారిని కఠినంగా శిక్షిస్తూ వీటికి ఒక ప్రత్యేకమైన చట్టాలను ఏర్పాటు చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వికలాంగులను కించపరిచే విధంగా మాట్లాడిన ఐఏఎస్ అధికారి స్మిత సబర్వాల్ వికలాంగులకు బహిరంగ క్షమాపణ చెప్పకపోతే తెలుగుదేశం పార్టీ వికలాంగుల పట్ల మద్దతుగా ఉండి వారికి క్షమాపణ చెప్పేంత వరకు పోరాటం చేస్తామని అన్నారు.




## బదిలీపై వెళ్లిన ఉద్యోగులకు వీడ్కోలు

*గూడూరు, జూలై 27, ప్రభాతవార్త*

ప్రభుత్వ ఉద్యోగుల సాధారణ బదిలీల ప్రక్రియలో భాగంగా గూడూరు మండల పరిషత్ నుండి వివిధ ప్రాంతాలకు బదిలీపై వెళ్లిన అధికారులు, ఉద్యోగులకు శనివారం ఘనంగా వీడ్కోలు పలికారు. మండల పరిషత్ కార్యాలయంలో సూపరిండెంట్, జూనియర్ అసిస్టెంట్, టైపిస్టుగా గత కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వహించిన కరణ్‌సింగ్, ఇమామ్, నాగరాజులతో పాటు ఎంపిఓ చంద్రమోహన్, పంచాయతి కార్యదర్శులు అలీ, విజిత, మల్లేషం, మంజులలు వేరే మండలాలకు బదిలీపై వెళ్లిగా శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారిని పూలదండలు, శాలువాలతో ఘనంగా సన్మానించి, మొమెంటోలు అందించి వీడ్కోలు పలికారు. ఎండి కాసిం, ఎంపిడిఓ వీరస్వామి, ఎంపిఓ సత్యనారాయణ, మాజీ వైస్ఎంపిపి ఆరె వీరన్న, మాజీ ఎంపిటిసిలు కత్తి స్వామి, బోడ కిషన్, మాజీ సర్పంచ్ రమేష్‌నాయక్‌లతో పాటు ఉపాధిహామీ సిబ్బంది, పంచాయతి కార్యదర్శులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలకు సమాయత్తం కావాలి

*గూడూరు, జూలై 27, ప్రభాతవార్త*

త్వరలో రాష్ట్రంలో పంచాయతి ఎన్నికల నగారా మోగనున్నట్లు ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో స్థానిక ఎన్నికలను ఎదుర్కొనేందుకు గ్రామాల్లో తమ పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని బిజెపి మండలశాఖ కోరింది. బిజెపి మండల అధ్యక్షుడు గుండెబోయిన మల్లేష్ ఆధ్వర్యంలో శనివారం గూడూరులో ఆ పార్టీ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. పలు అంశాలపై నాయకులు చర్చించారు. గ్రామ పంచాయతి ఎన్నికలతో పాటు మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికలలో బిజెపి శ్రేణులు కీలక భూమిక పోషించి పార్టీ అభ్యర్థుల గెలుపుకు ప్రణాళికా రచన చేసుకోవాలని తీర్మానించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాలతో రోజులు గుడుపుతున్నదని, ప్రజా సంక్షేమం బిజెపి ప్రభుత్వంతోనే సాధ్యమని నాయకులు పేర్కొన్నారు. మెరెడ్డి సురేందర్, గుగులోతు రాంబాబు, లక్ష్మణ్, భాస్కర్, మల్లయ్యగౌడ్, సాయిబాబా పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ అధికారులపై చర్యలు తీసుకోవాలి

*గూడూరు, జూలై 27, ప్రభాతవార్త*

గిరిజన సంక్షేమ ఉద్యోగ, ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియలో తాత్కాలిక సీనియారిటీ జాబితాలో అవకతవకలు చోటు చేసుకోవడానికి కారకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎటిఎ జిల్లా అధ్యక్షుడు పెనుక ప్రభాకర్ డిమాండ్ చేసారు. ఈమేరకు శనివారం ఎపిఎంకు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ విడుదల తర్వాత ఆ ప్రక్రియను టిజి ఆన్‌లైన్‌కు అప్పగించారని, దాని ద్వారా ఉద్యోగులు, ఉపాధ్యాయులు బదిలీలకు సంబంధించి ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. ఉపాధ్యాయుల ఆన్‌లైన్ ధరఖాస్తులకు సంబంధించిన హార్డ్‌కాపీలను సంబంధిత డ్రాయింగ్ అధికారులు పరిశీలించి జిల్లా గిరిజన సంక్షేమ అధికారికి పంపించాల్సి ఉండగా అలా కాకుండా నామమాత్రంగా పరిశీలించి పంపించారని, దానిని అధికారులు కూడా సమగ్రంగా పరిశీలించకుండా పోర్టల్‌లో అప్‌లోడ్ చేసారని తెలిపారు. అలా చేయడం వల్ల తాత్కాలిక సీనియారిటీ జాబితాలో అవకతవకలు ఏర్పడ్డాయని, వీటిని వెంటనే పరిశీలించి సవరణ చేసి తుది సీనియారిటీ జాబితాను ప్రవేశపెట్టాలని, లేని తీరుకు సంబంధిత అధికారులపై చర్యల కొరకు రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ కమీషనర్‌కు ఫిర్యాదు చేస్తామని అన్నారు. సంఘ భాధ్యులు సువర్ణపాక పాపారావు, ధనసరి పాపయ్య, ధనసరి సాంబయ్య, ధనసరి రమేష్, గట్టి శ్రీనివాస్, ఎం వెంకన్న, మేడ వెంకన్న, ేసాంబయ్య, రాజేందర్, శంకర్ పాల్గొన్నారు.

## టియుడబ్ల్యుజె ప్రతినిధులకు బిజెపి సన్మానం

*గూడూరు, జూలై 27, ప్రభాతవార్త*

టియుడబ్ల్యుజె(ఐజెయు) మండలశాఖ నూతన కార్యవర్గ ఎన్నిక నేపథ్యంలో పలువురు ప్రతినిధులను బిజెపి మండలశాఖ ఆధ్వర్యంలో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులుగా భాధ్యతలు చేపట్టిన ఎం సత్యనారాయణ, కె పాపయ్యలను మండలశాఖ అధ్యక్షుడు గుర్రం యాకాంబ్రం, కోషాధికారి కరుణాకర్‌రెడ్డి, సభ్యుడు భీమగాని యాదగిరిలను శాలువాలతో సన్మానించి మిఠాయిలు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి చెల్పూరి వెంకన్న, పార్టీ మండల అధ్యక్షుడు గుండెబోయిన మల్లేష్, నాయకులు మెరెడ్డి సురేందర్, బత్తుల లక్ష్మణ్, సమ్మెట సుధాకర్, రాసమల్ల వెంకటేశ్వర్లు, చెల్పూరి శ్రీశైలం, బోడ వెంకన్న, పుట్ట అయిలయ్య, ఎలమందల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన హామీలకు భరోసా లేని రాష్ట్ర బడ్జెట్

## -ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు కేతిరి రాజు

కాటారం, జూలై 27, ప్రభాతవార్త

గిరిజన హామీలకు భరోసా లేని బడ్జెట్ అని తెలంగాణ రాష్ట్ర గిరిజనుల ప్రక్షాన రాష్ట్ర తెలంగాణ ఏరుకల సంఘం భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు కేతిర రాజు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గిరిజనులకు ఇచ్చిన హామీలన్నిటినీ 100 రోజుల్లో అమలు చేస్తామన్నరేవంత్ రెడ్డి ప్రభుత్వం మొదటి బడ్జెట్ ఒక్క హామీకి కూడా నిధులు కేటాయించకుండా గిరిజనులకు మోసం చేసిందని అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల డిక్లరేషన్, మ్యానిఫెస్టోలలో గిరిజనులకు 15 రకాల హామీలు ఇచ్చిందని అన్నారు. హామీలలో కొన్నింటినైనా అమలు చేయడానికి ఈ బడ్జెట్లో నిధులు కేటాయిస్తారని ఎంతో ఆశతో ఎదురుచూసిన గిరిజనులకు గుండు సున్నా ఇచ్చి ద్రోహం చేసిందని ఆరోపించారు. గత ప్రభుత్వం కంటే భిన్నంగా ఏమి లేదని నిరూపించిందన్నారు. ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క తన బెడ్జెట్ ప్రసంగంలో గిరిజన సంక్షేమానికి 17,056 కోట్లు కేటాయించామని గొప్పగా చెప్పడం వాస్తవం కాదని అన్నారు. గిరిజన సంక్షేమానికి ప్రగతి పద్దులో వాస్తవ కేటాయింపులు 14,457 మాత్రమేనని తెలిపారు. సబ్ ప్లాన్ నిధుల్లో ఇతర శాఖలో కేటాయించిన వాటిని గిరిజన సంక్షేమ శాఖలో కలిసి పెంచామని చెప్పి అంకెలు గారేడికి పాల్పడిందని అన్నారు.



బడ్జెట్లో గిరిజన జనభా నిష్పత్తి ప్రకారం రాజ్యాంగబద్ధంగా కేటాయింపుల్లో కూడా తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. మొత్తం రాష్ట్ర రెవెన్యూ వ్యయం 2,20,945 లక్షల కోట్లలో గిరిజనుల జనాభా నిష్పత్తి 10శాతం ప్రకారం 22వేల కోట్లు కేటాయించాల్సి ఉండగా గిరిజన సంక్షేమానికి కేటాయించిన నిధులలో కలిపి కేవలం 17,056 కోట్లు మాత్రమే కేటాయించడం రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడటమేనని అన్నారు. అంబేద్కర్ అభయస్తం పేరుతో ప్రతి గిరిజన కుటుంబానికి గిరిజన బంధు తరహాలో 12లక్షల రూణ సౌకర్యం కల్పిస్తామన్న హామీకి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదన్నారు. సమ్మక్క, సారక్క గ్రామీణ ఆదివాసి అభివృద్ధి పథకం కింద ప్రతి గూడెం, తండా గ్రామపంచాయతీలకు ప్రతి ఏటా 25 లక్షల రూపాయలు ఇచ్చే విధంగా బడ్జెట్లో కేటాయింపులు చేస్తామన్న హామీని గాలికి వదిలేసరని ఆరోపించాఉ. మైదాన ప్రాంత గిరిజనుల అభివృద్ధి కోసం ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన 5 ఐటిడిఏలను ఏర్పాటు చేస్తామన్న హామీకి బడ్జెట్లో కేటాయింపులే చేయలేదన్నారు. గిరిజనులకు ప్రత్యేకంగా ఎస్టి కమిషన్ ఏర్పాటు వంటి హామీలపై కనీస గ్యారెంటీకూడా ఇవ్వకుండా గిరిజనులకు మోసం చేసిందన్నారు. గిరిజన మహిళల సాధికారిక అభివృద్ధి కొరకు మరియు ఏ ఒక్క శాఖలో నామినేటెడ్ చైర్మన్ పదవులు, మరియు పారిశ్రామిక రంగం వైపు ఏ ఒక్క ప్రతిపాదన లేకపోవడం శోచనీయం. తెలంగాణ రాష్ట్ర గిరిజనలో అన్ని తెగలకు సమానంగా అభివృద్ధి కొరకు ప్రతిపాదించాలి. 2018 నుండి కార్పోరేషన్ సబ్సిడీలు, మరియు ఉన్నతమైన చదువు కొరకు వెళ్లిన విద్యార్థుల స్కాలర్‌షిప్స్ నేటికి పెండింగ్ ఉన్న నిధులు 30 కోట్లు నిధులను విడుదల చేయాలని అన్నారు.

## యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్ష బరిలో కుంభం మహేష్ రెడ్డి...!

కాటారం, జూలై 27, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో మంథని అసెంబ్లీ అధ్యక్షుడిగా మల్హర్ మండలం కుంభంపల్లి గ్రామానికి చెందిన కుంభం మహేష్ రెడ్డి బరిలో ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పత్రిక విలేకరులతో మాట్లాడుతూ మంథని అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఆశీర్వదించి గెలిపించినట్లయితే అందరికి అందుబాటులో ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని మహేష్ రెడ్డి తెలిపారు. మంథని నియోజకవర్గ యువకులు అభిప్రాయం మేరకు ఆన్లైన్లో నామినేషన్ దాఖలు చేశానని తెలిపారు. ఆగస్టు 5 నుంచి సెప్టెంబర్ 5 వరకు జరిగే ఎన్నికల్లో పోటీల్లో ఉన్నట్లు తెలిపారు. ఆన్లైన్ ప్రక్రియ ద్వారా ఎన్నుకోబడే ఈ అధ్యక్ష పోటిల్లో కార్యకర్తలు అందరూ తనకు మద్దతుగా యువకులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రోత్సాహించాలని, ఆన్లైన్ ద్వారా తమకు ఓటు వేయించి అత్యధిక మెజార్టీతో వచ్చేలా చూడాలని కోరారు.

## మడిపల్లి గ్రామంలో నిట్ వరంగల్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు

నెక్కొండ, జులై 27, ప్రభాతవార్త



దేశ ప్రతిష్టాత్మక సాంకేతిక సంస్థ నిట్ వరంగల్ ఆధ్వర్యంలో ఉన్నత భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మడిపల్లి మెడికల్ క్యాంపు నిర్వహించినట్లు నిట్ వరంగల్ ఉన్నత భారత్ అభియాన్ సమన్వయకులు ప్రొఫెసర్ ఎం.హీరాలాల్ తెలిపారు. దేశ సంక్షేమంలో భాగంగా పేద ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్యం అందేలా ఉన్నత భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఎన్ఐటి వరంగల్ పరిశోధక విద్యార్థి వినోద్‌లోక్ నాయక్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా తీసుకున్న ఈ కార్యక్రమంలో ఏడుగురు డాక్టర్ల బృందం 326 మందిని పరీక్షించి ఉచిత ఆరోగ్య పరిరక్షణ నిర్వహించి ఉచితంగా మెడిసిన్లు అందించినట్లు ప్రొఫేసర్ ఎం.హీరాలాల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిట్ వరంగల్ డాక్టర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాధా రుక్మిణి, డాక్టర్ కార్తిక్, ప్రొఫేసర్ సుబ్బారెడ్డి, ప్రొ, సుమంత్, డాక్టర్ రంగిలాల్, డా.రహిలా, తస్వీర్ డా.సుమన్, సూపర్‌వైజర్లు యాకస్వామి, వరమ్మ, సరోజ, నిట్ సిబ్బంది సుధాకర్, ఆశా వర్కర్లు కవిత, మహేశ్వరి లక్ష్మి స్రవంతి ప్రేమలత పాల్గొన్నారు.

## యువత అబ్దుల్ కలాంను స్ఫూర్తిగా తీసుకోవాలి

చెన్నారావుపేట, జులై 27, ప్రభాతవార్త

గ్రామాలలోని యువత డాక్టర్ ఏపిజే అబ్దుల్ కలాంను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎండి భాస్యబియా, పరికి మధుకర్ అన్నారు.మండలంలోని ఉప్పరపల్లి గ్రామం కలామ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పల్లె దవఖానలో అబ్దుల్ కలాం వర్థంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ తుది శ్వాస వరకు దేశం కోసం సేవలందించి,యువత భవిత కోసం తపించే మహా వ్యక్తి మాజీ రాష్ట్రపతి ఏపిజే అబ్దుల్ కలాం అని అన్నారు.అనునిత్యం యువతలో నూతన ఉత్తేజాన్ని నింపుతూ కలలు కనండి కలలు సహకారం చేయడం కోసం కృషి చేయండి అని యువతకు దిశానిర్ధేశాన్ని ఇచ్చినటువంటి మహా వ్యక్తి అని వారు అన్నారు.వారి ఆశలను కొనసాగిద్దామని వారు యువతకు సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది వెంకట్ రెడ్డి, శివాజీ, రమ, కలామ్స్ ఫౌండేషన్ అడ్వైజర్ ఉడుగుల రాజు, ఉపాధ్యక్షుడు పోగుల అశోక్, సమ్మెట బిక్షపతి, ఉడుగుల దీక్షిత్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## బొబ్బిరోనిపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

దుగ్గొండి, జులై 27, ప్రభాతవార్త

మండలంలోని బొబ్బిరోనిపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం శనివారం నిర్వహించారు. డాక్టర్ భరత్‌కుమార్ అన్ని రకాల వైద్య పరీక్షలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ వర్షాకాలంలో కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యా భారిన పడవద్దన్నారు. దోమలు రాకుండా దోమ తెరలు వాడాలన్నారు. మన ఇంటి చుట్టు గుంతలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు శశిధర్, ఏఎన్ఎం కోమల, ఆశా కార్యకర్త రమ తదితరులు పాల్గొన్నారు.

**-చలపర్తిలో...**

మండలంలోని చలపర్తి గ్రామంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ పృధ్వీరాజ్ 68మందికి అన్ని రకాల వైద్య పరీక్షలు చేసి ఐదుగురికి రక్తపూత పరీక్షలు చేశారు. అనంతరం మందులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఇంటి చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సీజనల్ వ్యాదులపై తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. మన ఇంటి చుట్టు పలిగిన పెంకులు, టైరు ముక్కలు, పలిగిన సీసాలు ఉంచుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ చాణిక్య, పంచాయతీ కార్యదర్శి కావ్య, ఎన్ఎం బుజ్జమ్మ, ఆశా కార్యకర్త జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.






కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహముత్తారం

## నిరుపేద వృద్ధుల జీవితాలలో వెలుగులు నింపుతున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్

కాళేశ్వరం(మహాదేవపూర్), జూలై 27, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం రోజున గ్రామపంచాయతీ ఆవరణలో ఉచిత కంటి శిబిరం నిర్వహించడం జరిగిందని అలాగే కంటి సమస్యతో భాదపడే నిరుపేద వృద్ధులు సుమారు 50 మంది ఈ క్యాంపుకు రావడం జరిగిందని వీరిని సోమవారం జయశంకర్ పౌండేషన్ సొంత ఖర్చులతో ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరిని కంటి ఆపరేషన్ కొరకు కరీంనగర్ కంటి ఆసుపత్రికి తీసుకువెళ్లి ఉచితంగా కంటి ఆపరేషన్ చేయిస్తామని ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి తెలిపారు. కంటి స్పెషలిస్ట్ డాక్టర్ దత్త గౌడ్, సహాయకులు షంషేర్, బల్ల శ్రావణ్, చింతకింది రాజు, నేన్నాల మల్లికార్జున్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## ఫెర్టిలైజర్ అసోసియేషన్ మండల అధ్యక్షునిగా కవ్వాల చంద్రశేఖర్

కాటారం, జూలై 27, ప్రభాతవార్త



కాటారం మండల ఫెర్టిలైజర్ సీడ్స్ అసోసియేషన్ మండల అధ్యక్షునిగా కవ్వాల చంద్రశేఖర్‌ను ఏక్రగీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా అల్లాడి చంద్రమౌళి, కొత్త రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా జక్కుల అజయ్ కుమార్, కార్యదర్శిగా తోట కోటేశ్వర్, దోమ భాస్కర్, కోశాధికారిగా బచ్చు ప్రభాకర్, ప్రచార కార్యదర్శిగా నిడిగొండ చెన్నకేశవ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన కార్యవర్గం ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

## బాలాజీ టెక్నో స్కూల్లో ఘనంగా మినీ బోనాలు

నర్సంపేట, జులై 27, ప్రభాతవార్త



బాలాజీ టెక్నో స్కూల్లో మినీ బోనాలు ఘనంగా నిర్వహించారు.బోనాలు మన తెలంగాణ అస్తిత్వాన్ని తెలియజేసే పండుగ,మహంకాళి దేవతకి భక్తి శ్రద్దలతో బోనాన్ని నైవేద్యంగా సమర్పిస్తూ ఘనంగా జరుపుకునే పండుగ అని బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ అంద్రు రాజేంద్రప్రసాద్ రెడ్డి అన్నారు.లక్నపల్లి శివారులోని బాలాజీ టెక్నో స్కూల్లో విద్యార్థులకు బోనాల పండుగపై అవగాహన కల్పించేందేకు ఏర్పాటు చేసిన మినీ బోనాలు ఉత్సావాన్ని పురష్కరించుకోని వారు మాట్లాడారు.విద్యార్థినీ విద్యార్థులు సంప్రదాయ దుస్తులను ధరించి బోనాలను చేసుకొని రావడం చూపరులను ఆకర్షించింది.ఈ సందర్భంగా బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మన హైందవ సంస్కృతి సంప్రదాయాలను విద్యార్థి దశలోనే తెలుసుకోవడం అవసరమని ఇలాంటి పండుగలు కుటుంబ వ్యవస్థని పటిష్టం చేసుకోవడానికి ఉపయోగపడతాయని అన్నారు.అనంతరం విద్యార్థినులు పాయసాన్ని పంచిపెట్టారు. ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# డయల్ 100 ఫిర్యాదుపై వేగంగా స్పందించాలి

**-వరంగల్ పోలీస్**

**కమీషనర్ అంబర్‌కిషోర్‌ఝా**



*హన్మకొండజిల్లా బ్యూరో- ప్రభాతవార్త:*
డాయల్ 100 ద్వారా వచ్చే ఫిర్యాదులపై అధికారులు సిబ్బంది వేగంగా స్పందించాలని వరంగల్ పోలీస్ కమీషనర్ పోలీస్ అధికారులు సిబ్బందికి సూచించారు. వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న బ్యూకోర్ట్స్, పెట్రోకాల్ పోలీస్ అధికారులతో వరంగల్ పోలీస్ కమీషనర్ శనివారం పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ముందుగా బ్లాకోల్ట్స్, పెట్రోకార్, పోలీస్ సిబ్బంది ప్రస్తుతం నిర్వహిస్తున్న విధులు తీరుతెన్నులపై అధికారులు వివరించడంతో పాటు ఫిర్యాదుదారులకు మరింత మెరుగైన సేవలందించేందుకుగాను తీసుకోవాల్సి న ముందస్తు చర్యలపై అధికారులు సిబ్బంది సూచించారు. అనంతరం డయల్ 100 ఫిర్యాదులతో పాటు పెట్రోకార్ విధులు నిర్వహించే సమయంలో క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను సిబ్బంది అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ బ్లూకోల్ట్స్ సిబ్బంది సమయపాలన పాటిస్తూ ఫిర్యాదులు వచ్చిన వెంటనే నిర్దేశించిన సమయాల్లో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో డయల్ 100 పిర్యాధులపై స్పంఇంచాలని, బ్లూకోల్ట్స్ పెట్రోకార్ సిబ్బంది కేవలం పెట్రోలింగ్ విదులే కాకుండా పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలకు సంబంధించి ముందస్తూ సమాచారాన్ని సేకరించాలని, అలాగే క్రీడలను, రౌడీ సీటర్లను నిరంతరం తనిఖీ చేయాలని, ముఖ్యంగా పెట్రోకార్ బ్లూకోర్ట్స్ సిబ్బంది కొన్ని సందర్భాల్లో సమయస్పూర్తి విధులు నిర్వహిం చాల్సి ఉంటుందని, అలాగే ప్రజలతో సున్నితంగా వ్యవహరిస్తూ పోలీస్ శాఖకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని నిజాయితీతో విధులు నిర్వహిస్తూ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి రివార్డులు వుంటాయని పోలీస్ కమీషనర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ రవి, ఏసీపీలు తిరుమల్, నందిరాంనాయక్, నర్స య్య, భీంశర్మ, ప్రార్థసారథి, జనార్ధన్‌తో పాటు ఐటీ కోర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రెడ్డితో పాటు వివిధ ఠాణాలకు చెందిన ఇన్‌స్పెక్టర్లు, ఎస్‌ఐలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భారతశాస్త్ర విజ్ఞాన గని భారతరత్న డా.ఏపీజే అబ్దుల్‌కలాం

**-మాజీ చీఫ్‌విప్, బిఆర్‌ఎస్ పార్టీ**

**హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్**

*హన్మకొండజిల్లా బ్యూరో- ప్రభాతవార్త:*



భారతశాస్త్ర విజ్ఞాన గని భారతరత్న డా.ఏపీజీ అబ్దుల్ కలాం వర్ధంతి కార్యక్రమాన్ని పులి రజినీకాంత్ అధ్యక్షతన నిర్వహించగా మాజీ చీఫ్‌విప్, బిఆర్‌ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలాం సేవలు ఈ దేశం మరువదు మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా ఆయన కీర్తి అజరామం అణు ఆయుధ రూపకల్పనలో క్షిపుణుల తయారీలో ఆయన కృషి ప్రపంచానికే మార్గదర్శకమైందన్నారు. ఆయన జీవితం ఎంతో మంది విద్యార్థులకు స్పూర్తిగా నిలుస్తుందన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారతదేశ ఖ్యాతిని ప్రపంచ స్థాయిలో నిలిపిన మహనీయుడన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కుసుమ లోఖ్మనారాయణ, జోరిక రమేష్, సీనియర్ నాయకులు నయీమోద్దిన్, జానకి, రాములు, బుద్దె వెంకన్న, రామ్మూర్తి మాలకుమ్మరి పరుషురాములు రాజు, రాజ్‌కుమార్, ఖలీల్, ఇస్మాయిల్, అనిల్, ప్రశాంత్, రాకేష్, యాదవ్, చాగంటి రమేష్, మహేష్, రఘు, వరుణ్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజామోదయోగ్యమైన బడ్జెట్

**-రైతన్నల పాలిట వరం**

**- ప్రజా సంక్షేమానికి పెద్దపీట**

**- మాజీ ఎంపిపి తక్కళ్లపల్లి స్వర్ణలత**



*పరకాల, జులై 27, ప్రభాతవార్త*
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ 2024-2025 ఆకాంక్షలు రాష్ట్రాభివృద్ధి, పేదల సంక్షేమాన్ని సమన్వయం చేసుకుని రూపొందించిన బడ్జెట్‌గా ఉన్నదని పరకాల మాజీ ఎంపిపి తక్కళ్లపల్లి స్వర్ణలత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి 72వేల కోట్లు కేటాయించి వ్యవసాయ చరిత్రలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం గొప్ప మైలు రాయిగా నిలిచిందని అన్నారు. విద్య, వైద్యం సంక్షేమానికి అధిక నిధులు కేటాయించి ప్రజా సంక్షేమానికి అభివృద్ధికి మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని అన్నారు. ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమం కోసం దాదాపు 30వేల కోట్లు కేటాయించడం చాలా హర్షనీయమని సబ్బండ వర్గాలకు అండగా ప్రజా ప్రభుత్వం ఉంటుందని మరోసారి రుజువు అయిందని అన్నారు. గత బడ్జెట్‌లో మహిళా సంక్షేమానికి గత ప్రబుత్వాలు వివక్ష చూపితే. ఈ ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమం... వారి ఆర్థిక అభివృద్ధి కోసం అధిక నిధులు కేటాయించడం సంతోషదాయకమని అన్నారు. ఆరు గ్యారంటీలకు హామీ పత్రంగా ఈ బడ్జెట్ ఉన్నదని, ఆర్భాటపు అంకెలు కాదు, వాస్తవపు లెక్కల బడ్జెట్ ఇది అని అన్నారు. కేంద్రం వివక్ష గత ప్రభుత్వ ఆర్థిక విధ్వంసాల మధ్య తెలంగాణ ఆకాంక్షలు నెరవేర్చేలా... ఈ బడ్జెట్‌ను రూపొందించిన తెలంగాణ ప్రజా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి ఆర్థిక శాఖమంత్రి మల్లు బట్టివిక్రమార్క, మంత్రులు సీతక్క, కొండా సురేఖ, పరకాల శాసన సభ్యుడు రేవూరి ప్రకాష్‌రెడ్డిలకు అభినందనలు తెలిపారు.

## నియంతృత్వ అధికారికి ఇక సెలవని తెలిపిన ఎంజిఎం

**ఎంజిఎంలో ఉద్యోగులు,**

**సిబ్బంది సంబరాలు**

*పోచమ్మ మైదాన్/ కార్పొరేషన్, జులై 27, ప్రభాతవార్త*
ఉత్తర తెలంగాణే తలమానికమైన ఎంజిఎం పెద్ద ఆస్పత్రిలో ఎన్నడూ లేని విధంగా ఉద్యోగులు సిబ్బంది సంబరాలు అంబరాన్నంటాయి. వివిధ శాఖల్లో ఎవరైనా ప్రభుత్వ అధికారి వారి విధి నిర్వహణలో భాగంగా బదిలీపై కాని పదవి విమరణతో వెళ్తున్నారంటే కొంతమంది ఉద్యోగులు, సిబ్బంది చెప్పలేని బాధతో అధికారి కోసం ధర్నాలు చేయడం కొన్ని చోట్ల చూశాం. కాని అందుకు విరుద్ధంగా ఎంజిఎంలో మాత్రం చిన్న స్థాయి నుంచి పెద్ద స్థాయి వరకు విధులు నిర్వహిస్తున్న సదరు ఉద్యోగులు, సిబ్బంది ఎంజిఎంను కొన్ని ఏండ్ల నుంచి గబ్బిలంలా పట్టుకుని దోపిడీని ప్రోత్స హించాడనే ఆరోపణలు, విమర్శలతో సూపరిటెండెంట్ వి.చంద్రశేఖర్ ఇటీవల ములుగు జిల్లాకు బదిలీ అయ్యాడు. దీంతో రాత్రి ఎంజిఎం గేటుకు బదిలీ అయిన సూపరిటెండెంట్‌పై ఇలాంటి శాడిస్టు సూపరిటెండెంట్ మాకు వద్దుబాబోయ్ అని బహిరంగంగా శాడిస్టు పీడ విరగడైందని అని రాయించిన బ్యానర్ కట్టి దీపావళి పండుగను తలపించేలా సంబరాలు జరిగాయని ఎంజిఎం అంతా కోడై కూస్తుంది. ఎంజిఎంలో ఒక అధికారి బదిలీ అయితేనే ఇన్ని సంబరాలు చేసుకున్నారంటే ఇలాంటి అధికారులు ఉన్న ప్రభుత్వ శాఖలలో పని చేస్తున్న ఉద్యోగులు, సిబ్బంది పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు.







## హనుమకొండ డిపోలో ప్రగతి చక్రం అవార్డుల ప్రధానోత్సవం

*ప్రభాతవార్త- బాలసముద్రం:*



వృత్తిలో నైపుణ్యం ప్రదర్శించిన పలువురు ఆర్టీసి ఉద్యోగులకు ప్రగతి చక్రం అవార్డుల ప్రధానోత్స వం జరిగింది. హనుమకొండ డిపో మేనేజర్ భూక్యా దరమ్‌సింగ్ ఆధ్వర్యంలో శనివారం డిపో ఆవరణంలో జరిగిన కార్యక్రమంలో డిఎం మాట్లాడుతూ డ్యూటీలో అధిక ఆదాయం తెచ్చిన సంస్థను మరింత ముందుకు తీసుకొని పోవాలన్నారు. ఇంధనాన్ని పొదుపుగా వాడి డిపోను ప్రథమ స్థానంలో నిలపాలని కోరారు. ఎలాంటి బ్రేక్ డౌన్ లేకుండా బస్సులను మేయింటైన్ చేసి ప్రయాణికుల మన్ననలు పొందాలని కోరారు. విధి నిర్వాహణలో ప్రతి ఒక్కరు తమ ప్రతిభను కనబరిచి అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలన్నారు. లక్షే లక్ష్యం కార్యక్రమంలో భాగంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల విజేతలకు, విధి నిర్వాహణలో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ఈ సందర్భంగా బహుమతుల ప్రధానం చేశారు. వీరిని ప్రతి ఉద్యోగి ఆదర్శంగా తీసుకొని పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సూపర్వైజర్ నజియా, సుల్తానా, మెకానిక్ సూపర్వైజర్ వి.చంద్రశేఖర్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## వికలాంగులకు పెన్షన్ మంజూరి చేయాలి

*దుగ్గొండి,జులై 27, ప్రభాతవార్త*



వికలాంగులకు పెన్షన్ మంజూరి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద దేవికి మండలంలోని తిమ్మంపేట మాజీ సర్పంచ్ మోడెం విద్యాసాగర్ శనివారం పలు సమస్యలను వివరిస్తూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిమ్మంపేట గ్రామానికి చెందిన దండు మురళిమోహన్ ఎలకంటి స్వామి, దండు దీక్షిత్‌లకు సదరన్ సర్టిఫికెట్ 2001వ సంవత్స రంలో సర్టిఫికేట్ ఇవ్వగా వికలాంగుల పెన్షన్ కోసం మండలంలో దరఖాస్తు చేసుకోగా అధికారులు నిర్లక్ష్యం వహించి ఈ రోజు కూడా ఆన్‌లైన్ చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యంతో బాధితులకు అన్యాయం జరిగిందన్నారు. అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. వికలాంగులకు పెన్షన్ వచ్చే విధంగా చేయాల న్నారు. కలెక్టర్ బాధిత సమస్యను పరిష్కరించే విధంగా చేస్తామన్నారు. ప్రతి నెల చివరి శనివారం వికలాంగులకు ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ఉంటుందన్నారు. ఎంపిడివోకు కలెక్టర్ ఫోన్ చేసి రెండు రోజుల్లో అధికారుల ద్వారా బాధ్యతల వివరాలు ఇవ్వాలని చెప్పడం జరిగింద న్నారు. బాధితులకు సమస్యను తీరుస్తామని భరోసాను ఇచ్చారన్నారు.

## హాస్టల్స్‌లో హెల్త్‌క్యాంపులు

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 27 :*
మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని ఎంజేపీటీబీసీ (బాలుర), టీజీటీడబ్ల్యూయూఆర్‌జేసీ(బాలికల) హాస్టల్స్ లో హెల్త్‌క్యాంపులు నిర్వహించారు. విద్యార్థులకు డాక్టర్ శివకుమార్ వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కాచి, చల్లార్చిన లేదా శుభ్రమైన మంచినీటిని తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు రాంప్రసాద్, ఉమేష్, సుమ, సిబ్బంది వినయ్, వెంకటలక్ష్మి, సౌభాగ్య తదితరులు పాల్గొన్నారు.

# మారేడుగొండ చెరువు మరమ్మతును పట్టించుకోని ప్రభుత్వం

**ఏడాది కాలం కావస్తున్న మరమ్మతులేవి ?**
**ఇప్పటికే మూడు పంటలు నష్టపోయిన రైతులు**
**నషపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలి**
**బిజెపి ములుగు జిల్లా ఉపాధ్యక్షులు భూక్య జవహర్**



*ములుగు, జూలై 27, ప్రభాతవార్త :*
ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని బూర్గుపేట, లక్ష్మీదేవిపేట గ్రామాల మధ్య ఉన్న మారేడు గొండ చెరువు తెగిపోయి ఏడాది కాలం కావస్తున్న మరమ్మతు చర్యలకు నోచుకోలేదని బిజెపి ములుగు జిల్లా ఉపాధ్యక్షులు భూక్య జవహర్ లాల్ అన్నారు. మారేడు గొండ చెరువును శనివారం బిజెపి బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా బిజెపి ములుగు జిల్లా ఉపాధ్యక్షులు భూక్య జవహర్ లాల్ మాట్లాడుతూ గత సంవత్సరం వర్షా కాలంలో సెప్టెంబర్ మాసంలో కురిసిన అతి భారీ వర్షాలకు మారేడు గొండ చెరువుకు ఐదు చోట్ల గండ్లు పడ్డాయని, ఈ వరదలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు వ్యక్తులు చనిపోయారని తెలిపారు. అప్పట్లో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం నామ మాత్రం చర్యలు చేపట్టిందని, ఇంతలోనే ఎలక్షన్ కోడ్ వచ్చిందని ఆయన ఆరోపించారు. ఎన్నికల తరువాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడు నెలలు కావస్తున్న మారేడు గొండ చెరువు మరమ్మతుకు నిధులు మంజూరు లేదని, కనీసం కరకట్ట నిర్మించి రైతులకు ఈ ఖరీఫ్‌లో పంట సాగుకు చర్యలు తీసుకోకపోవడంతో రైతులు నష్టపోతున్నారని జవహరల్ లాల్ విమర్శించారు. ములుగు జిల్లా మంత్రి సీతక్క ఇప్పటికైనా చొరవ తీసుకొని నిధులు మంజూరు చేయించి చెరువును మరమ్మతు చేయించాలని ఆయన కోరారు. ఇప్పటి వరకు రైతులు రెండు పంటలు నష్టపోయారని, ఇప్పుడు కూడా మరోసారి పంట నష్టపోయే పరిస్థితి నెలకొందని ఆయన తెలిపారు. పంట నష్టపోయిన మారేడు గొండ రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కొద్దిపాటి వర్షానికే రోడ్డుపై నుండి వరద వచ్చి రోడ్డు తెగిపోతుందని కొద్ది రోజుల్లో రోడ్డు కూడా తెగిపోయి ఈ ప్రాంతానికి రవాణ స్తంభించే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే మారేడు గొండ చెరువును మరమ్మతులు చేసి, ఈ ప్రాంత రైతులను ఆదుకోవాలని భూక్య జవహర్ లాల్ కోరారు. ఈ సంర్భంగా ఆయనతో పాటు బిజెపి సీనియర్ నాయకులు కారుపోతుల యాదగిరి, నాయకులు వైద్యుల తిరుపతి రెడ్డి, కారుపోతుల దేవేందర్, విక్రాంత్, వినోద్, ధరంసింగ్, సోనాసింగ్ తదితరులు ఉన్నారు.

## సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలి

**కేవిపిఎస్ మండల నాయకులు జన్ను దేవేందర్**





*ములుగు, జూలై 27, ప్రభాతవార్త :*
ములుగు మండలంలోని మల్లంపల్లి సమీపంలోని సోషల్ వెల్ఫేర్ గురుకులంలో చుదవుకుంటున్న విద్యార్థుల సమస్యలు వెంకటనే పరిష్కరించాలని కులవృతి రేక పోరాట సమితి (కేవిపిఎస్) మండల కమిటీ నాయకులు జన్ను దేవేందర్ డిమాండ్ చేశారు. ములుగు మండల కేవిపిఎస్ ఆధ్వర్యంలో ఇటీవల సర్వే చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల నాయకులు జన్ను దేవేందర్ మాట్లాడుతూ మల్లంపల్లి సోషల్ వెల్ఫేర్ పాఠశాల అద్దె భవనం ఉండటం వలన పేద మధ్య తరగతి విద్యార్థులకు సరైన వసతులు లేక పిల్లలకు పాఠశాల భవనం వర్షం వచ్చినప్పుడు విద్యార్థుల పైనే కురుస్తుందని దీనితో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. భవనంలో పూర్తిస్థాయిలో ఫ్యాన్లు, బాత్రూంలలో మరుగుదొడ్లు లేక విద్యార్థులు ఫారెస్ట్ లోకి వెళ్తున్నారని, ఏ సమయంలో ఎటువంటి ప్రమాదం జరుగుతుందోనని ఆయన ఆవేదన చెందుతున్నారు. విద్యార్థులకు సరైన భోజనం పెట్టడం లేదని, కుళ్లిపోయిన కూరగాయలను వండటం, ఉడికి ఉడకని భోజనంతో విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారని దేవేందర్ తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే సమస్యలు పరిష్కరించాలని లేని ఎడల కెవిపిఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు బిక్షపతి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సన్ రైజర్స్ హైస్కూల్‌లో బోనాల వేడుకలు

**సాంప్రదాయ పండుగల్లో బోనాల పండుగ ఒక్కటి**
**సన్ రైజర్స్ హైస్కూల్ కరస్పాండెంట్ పెట్టెం రాజు**

*ములుగు, జూలై 27. ప్రభాతవార్త :*
ములుగు జిల్లా కేంద్రంలోని ప్రముఖ విద్యా సంస్థల్లో ఒకటైన సన్ రైజర్స్ హైస్కూల్ లో శనివారం బోనాల పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బోనాల పండుగ గత కొన్నేళ్లుగా జరుపుకుంటున్నారని, హైదరాబాద్, సికింద్రాబాద్‌లోని మహంకాళి జాతరను ప్రజలు ఎంతో గొప్పగా జరుపుకుంటారు. ఇలాంటి కార్యక్రమాన్ని సర్ రైజర్స్ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు సాంప్రదాయ బద్ధంగా బోనాలు ఎత్తుకొని, వేశాధారణలు వేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పెట్టెం రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బోనాల పండుగకు ఎంతో ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. ఈ పండుగను ఆశాడ మాసంలో మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో చేసుకుంటారని ఆయన తెలిపారు. విద్యార్థుల వేసిన వేశధారణలో పోతరాజు వేశధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ బల్గూరి జనార్ధన్, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ముంపు ప్రాంతాల్లో ఎస్పీ పర్యటన



**అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు**

**వాజేడు, జూలై 27, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ముంపు ప్రాంతాలైన టేకులగూడెం జాతీయ రహదారి 163 పై గోదావరి ప్రధాన రహదారిపైకి రావడంతో ఛత్తీష్‌ఘడ్, తెలంగాణల మధ్య రాకపోకలు నిలిచిపోవడంతో ఆ ప్రాంతాన్ని ములుగు జిల్లా ఎస్పీ డా. పి. శబరీష్ శనివారం సందర్శించి పరిశీలించారు. గోదావరి తగ్గే వరకు రహదారి దాటే ప్రయత్నం ఎవరూ చేయవద్దని గ్రామస్తులకు, బాటసారులకు సూచనలు చేశారు. ముంపుకు గురయ్యే కడేకల్,కృష్ణాపురం, టేకులగూడెం గ్రామాలను సందర్శించి గోదావరి వరద ఎక్కువైతే అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు ప్రజలను తరలించాల్సిందిగా సూచించారు. పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామస్తులకు ప్రజాప్రతినిధులకు, రాజకీయ నాయకులకు నిషేధిత మావోయిస్టు ఈనెల 28 నుండి ఆగస్టు 3 వరకు వారోత్సవాలు నిర్వహిస్తున్నందున అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మావోయిస్టులకు ఎవరూ సహకరించవద్దని, వారి కదలికపై సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేయాలని కోరారు. మావోయస్టు వారోత్సవాలపై నిర్దిష్టమైన ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏటూర్‌నాగారం ఏఎస్పి శివమ్ ఉపాధ్యాయ, పేరూరు ఎస్ఐ కృష్ణ ప్రసాద్, ఏటూర్‌నాగారం సీఐ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## వర్షాన్ని సైతం లెక్కచేయక ప్రదర్శన

**వర్షాలు, పరిసరాల పరిశుభ్రతపై కళాజాత**
**పల్లె పాటలతో సారధి కళాకారుల ప్రదర్శన**

*వెంకటాపూర్, జూలై 27, ప్రభాతవార్త :*



ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మరియు సమాచార సంబంధాల శాఖ అధికారి ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారథి కనకం రాజేందర్ బృందం చేత శనివారం వెంకటాపూర్ మండలంలోని జవహర్ నగర్, లింగాపూర్ గ్రామాలలో కళాజాత నిర్వహించడం జరిగింది. ఓ వర్షం కురుస్తున్న కళాజాత బృందం వర్షాన్ని లెక్క చేయక ప్రజలకు వర్షాలు, పరిసరాల పరిశుభ్రతపై కళాజాత కొనసాగించారు. తరచుగా కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు అధికారులు ఆదేశాలు పాటిస్తూ వరదల పట్ల జాగ్రత్తగా ఉంటూ ఎత్తైన ప్రదేశాల్లో ఉండే విధంగా ఏర్పాటు చేసుకోవాలని, అలాగే ఇంటి చుట్టూ చెత్త చెదారం నీరు మరియు మురికి గుంటలు లేకుండా పరిసరాల పరిశుభ్రత పాటించిన ఈగలు దోమల బారిన పడకుండా ఆరోగ్యం కాపాడుకోవాలని కళాకారులు ఆటపాటలతో ప్రజలకు అర్థమయ్యే రీతిలో తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, ప్రజలు, కళాకారులు కనకం రాజేందర్, రాగుల శంకర్, గోల్కొండ బుచ్చన్న, ఈర్ల సాగర్, ఎండి. రహీమొద్దీన్, మార్త రవి, రామంచ సురేష్, బోడ కిషన్, ఉప్పుల విజయ్ కుమార్, పొలెపాక తిరుపతి, గోల్కొండ నరేష్, కామెర దీపక్, ఉంద్రాతి భాస్కర్, మొగిలిచర్ల రాము, అజ్మీర శ్రీలత, సామ్రాజ్యం, శోభ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీకి మాతృ వియోగం

*వెంకటాపూర్, జూలై 27, ప్రభాతవార్త :*



వెంకటాపూర్ మండల మాజీ ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య తల్లి బుర్ర లక్ష్మీ (85) శనివారం మృతి చెందింది. గత కొద్ది రోజులుగా అనారోగ్యం బారిన పడిన ఆమె చికిత్స పొందుతూ మర ణించింది. ఆమె మరణ వార్త తెలుసుకొని పలువురు వచ్చి మృత దేహానికి నివాళు లర్పించి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. కగా బుర్ర లక్ష్మీ అంత్య క్రియలు ఆదివారం ఆమె స్వగ్రామం రామాంజపూర్‌లో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

## బ్లాస్టింగ్‌లతో బెంబేలెత్తుతున్న ఎస్సీ కాలనీ

**సమస్య పరిష్కారానికై మంత్రి సీతక్కకు వినతి**

*ములుగు, జూలై 27, ప్రభాతవార్త :*
ఓపెన్ కాస్ట్ త్రీ బాంబ్ బ్లాస్టింగ్ వలన గుర్రంపేట గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన ప్రజలు బెంబేలెత్తున్నారు. ఈ మేరకు వారు శనివారం హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. స్పందించిన మంత్రి సీతక్క వెంటనే కలెక్టర్‌కు ఫోన్ ద్వారా తెలియజేసి వారి సమస్యలను తెలుసుకుకొని పరిష్కరించాలని ఆదేశించారు.



# ఇష్టారాజ్యంగా మేడారం గురుకులం నిర్వహణ ...?

**బాలికలు భోజన సమయంలో తాగునీరు కరువే**

**నీలచారు, ఉడికీ ఉడకని పప్పు**

**విద్యార్థుల పర్యవేక్షణ చేయని హెచ్ఎం, డిప్యూటి వార్డెన్**

**పట్టించుకోని డీడీ, ఏటిడబ్ల్యూవోలు**

*మేడారం, జూలై 27, ప్రభాతవార్త:*

గిరిజన విద్యార్థుల కోసం నెలకొల్పిన మేడారంలోని గురుకుల విద్యాలయం ఇష్టారాజ్యంగా నిర్వహిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. జిల్లాలోని మంచిపేరుగల ఇంగ్లీష్ మీడియం గురుకుల విద్యాలయానికి విద్యా బుద్ధులు నేర్పించి అభివృద్ధి కోసం ఉపాధ్యాయులు పాటుపడుతున్నారు. కానీ భోజన సమ కూర్చడంలో నీల చారు, ఉడికీ, ఉడకని పప్పు, బాలికలు భోజనం చేస్తున్న సమయంలో గొంతుకపట్టి నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇదేమీటని తల్లిదండ్రులు అడిగితే బాలికలే తాగునీటిని తెచ్చుకోవాలని డిప్యూటి వార్డెన్ చెప్పడంలో ఆంతర్యమేమిటని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఈ క్రమంలో బాలికలకు తాగునీరు లేకపోవడంతో ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఐటిడిఏ అధికారులు బాలికలకు అన్ని సౌకర్యాలను కల్పించాలని ఆదేశాలు ఉన్నప్పటికీ డిప్యూటీ వార్డెన్ నిర్లక్ష్యం చేస్తున్నారు. ఈ విషయం బయటకు రాకుండా వ్యవహరిస్తున్నారు. జిల్లాలోనే మేడారం ఇంగ్లీష్ మీడియం పాఠశాల పేరుపొందింది. ఈ విషయాన్ని అలుసుగా తీసుకొని డిప్యూటి వార్డెన్ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇదిలా ఉండగా, హెడ్ మాస్టర్ కూడా పాఠశాల నిర్వహణ పట్ల పట్టింపులేనట్లుగా ఉంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి. వారం రోజులుగా పాఠశాలలో లేకపోవడంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. పలు గిరిజన సంఘాల నాయకులు కూడా మేడారం ఇంగ్లీష్ మీడియం పాఠశాల నిర్వహణ పట్ల అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ పాఠశాల నిర్వహణపై డిడి, ఏటిడబ్ల్యూవో లను తన చెప్పు చేతల్లో పెట్టుకొని నిర్వహణ చేస్తున్నారని గిరిజన సంఘాల నాయకులు, పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఐటిడిఏ పీవో పట్టించుకొని ఈ మేడారం ఇంగ్లీష్ మీడియం పాఠశాల ను సక్రమమైన పద్ధతిలో నిర్వహించేందుకు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు మహర్దశ

**కోమటిరెడ్డి చొరవతో కార్పొరేట్ స్థాయిలో విద్య**

**విద్యార్థులు ప్రతీక్ ఫౌండేషన్ సహకారాలు**

*నార్కట్‌పల్లి, జూలై 27 ప్రభాతవార్త*

చదువుతోనే ఏదైనా సాధించగలం కావున పేద వారికి ఆ చదువు కార్పొరేట్ స్థాయిలో ఉచితంగా అందించాలనే ఆకాంక్ష ఉన్న రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు తాను పుట్టిన గ్రామాన్ని ఆ స్థాయిలో అభివృద్ధి పరచాలనే ఆదర్శమైన అడుగు ముందుకు వేశారు. మండలంలోని తన స్వగ్రామం బ్రాహ్మణ వెల్లెంలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దారు. అంతేకాకుండా అక్కడ చదువుకునే విద్యార్థులకు పై స్థాయిలో చదువుకోవడానికి కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా సహకారాలు కూడా అందించనుండడం మరో ప్రత్యేకత. ఇంతటి బృహత్ స్థాయిలో తీర్చిదిద్దిన స్కూల్‌లో నేడు ఉదయం 10 గంటలకు పాఠశాల ఆవరణలో అధికారులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉశయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి డిఈఓ, ఎంఈఓ, ఉపాధ్యాయులు హాజరుకానున్న నేపథ్యంలో పాఠశాలను సందర్శించి సమావేశంలో పాల్గొనడానికి బ్రాహ్మణ వెల్లెంల, కొత్తగూడెం, ఔరవాణి, నేరడ, కొండపాకగూడెం, చౌడంపల్లి, రత్తిపల్లి, గంగోరిగూడెం, ఎలికట్టె గ్రామాలకు చెందిన విద్యార్థులు వారి తల్లిదండ్రులతో హాజరుకావాలని ఆయన కోరారు.




ఏటూరునాగారం వార్త
మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

# గోదావరి వరద ఉధృతిని పరిశీలించిన జిల్లా ఎస్పీ

*ఏటూర్‌నాగారం, జూలై 27, ప్రభాతవార్త:*



రామన్నగూడెం పుష్కరఘాట్ వద్ద గోదావరి వరద ఉధృతిని శనివారం ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామన్నగూడెం పుష్కర ఘాట్ వద్ద గోదావరి ఉరద ఉధృతి రెండవ ప్రమాద హెచ్చరికను దాటి ప్రవహిస్తున్నందున పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరద ముంపుకు లోతట్టు ప్రాంత ప్రజలకు ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా సురక్షిత ప్రాంతా లకు తరలించేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు పోలీస్‌శాఖపై మనో ధైర్యాన్ని కల్పించాలని సూచించారు. ఇప్పటికే వాగులు పొంగిపొర్లుతున్నాయని, రాకపోకలు నిలిచినపోయిన మార్గాలలో బారికేడ్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ శివమ్ ఉపాధ్యాయ, సిఐ శ్రీనివాస్, ఎస్ఐ తాజుద్దీన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజం

**– తహసీల్దార్ కృష్ణయ్య**

*నిడమనూరు, జూలై 27, ప్రభాతవార్త:*



ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని తహసీల్దార్ కృష్ణయ్య అన్నారు. శనివారం నిడమనూరు తహసీల్దార్ కార్యాలయంలో బదిలీపై వెళుతున్న సిబ్బందికి ఆయన మెమెంటోలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ బదిలీపై ఎక్కడికి వెళ్లినా పని చేసేచోట నిబద్ధతతో పని చేస్తే మంచి గుర్తింపు వస్తుందన్నారు. కార్యక్రమంలో డీటీ రషీద్, వంశీకృష్ణ, ఆర్ఐ సునిత, సైదానాయక్, వెంకటమ్మ, గోవిందమ్మ, కార్యాలయ సిబ్బంది సందీప్, శేషి, రాజిరెడ్డి, దీలర్లు తదితరులు ఉన్నారు.

# బయోటెక్నాలజీ రంగంలో అపారమైన వ్యాపార అవకాశాలు

*నార్కట్‌పల్లి, జూలై 27 ప్రభాతవార్త*

జవజాలానికి సేవలతోపాటు బయోటెక్నాలజీ రంగంలో అపారమైన వ్యాపార అవకాశాలున్నాయని మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ అచార్య అలువాల రవి అన్నారు. శనివారం ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ ఉత్సవాన్ని బయోటెక్నాలజీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయి మాట్లాడారు. ప్రపంచానికి వ్యాక్సిన్ రాజధానిగా హైదరాబాద్ ఎదిగిన క్రమాన్ని విద్యార్థులకు వివరిస్తూ మానవాళి ఎదుర్కొంటున్న అనేక సవాళ్లను సూక్ష్మంగా పరిశీలించి ఔషధాలు చికిత్స విధానాలకు బయోటెక్నాలజీ రంగం విశిష్ట సేవలను గుర్తుచేశారు. వివిధ వ్యాపార అవకాశాలను గురించి అధ్యాపకులు విద్యార్థులకు వివరించారు. అనంతరం అధ్యాపకుల పర్య వేక్షణలో చేసిన ప్రాజెక్టులకు అవార్డులు ప్రదానం చేశారు. అనాస పువ్వులో క్యాన్సర్ నిరోధక లక్షణాలు మరియు యాంటి ఆక్సిడెంట్‌పై డా॥మాధురి పర్య వేక్షణలో చేసిన పరిశోధనలకు పేటెంట్ లభించడం గర్వకారణమని ఆయన కొనియాడారు. కార్య క్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డా॥ప్రేమ్ సాగర్, డా॥మాధురి, డా॥శివరాం, డా॥ఇందిరా, సమరీన్ ఖాజీ, ప్లేస్మెంట్ సెల్ డైరెక్టర్ డా॥ప్రశాంతి తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



# గుంతల మాయంగా తవక్లాపూర్ రహదారి

*డిండి, జూలై 27,ప్రభాతవార్త*



ఇటీవల కురుస్తున్న వర్షాలకు రోడ్లు గుంతలమయంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని నగార దుబ్బ తండ గ్రామపంచాయతీ నుండి తవక్లాపూర్ గ్రామపంచాయతీ మధ్యన ఉన్నటువంటి మట్టి రోడ్డు ఇటీవల కురిసిన వర్షాలకి రోడ్డు మొత్తం పెద్ద పెద్ద గుంతలుగా తయారై ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారింది. దీంతో రాత్రి వేళలో వచ్చే ప్రయాణికులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది ఎక్కడ ఏ గుంత ఉందో తెలియని పరిస్థితి గత ప్రభుత్వంలో రోడ్డు మంజూరైందని చెప్పి శిలాఫలకాలు నిర్మించి ఘనంగా ఓపెనింగ్ చేశారు కానీ ఇంత వరకు ఎలాంటి పనిమాత్రం జరుగలేదు. దీనిపై అధికారులు స్పందించి వెంటనే బీటీ రోడ్డు వేసే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి ఈ సమస్యను పరిష్కరించవలసిందిగా ఎఐఎస్ఎఫ్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# కామారెడ్డి కాంగ్రెస్ బిసి డిక్లరేషన్‌ను అమలు చేయాలి

**: ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు జక్కలి రాజు**

*సంస్థాన్‌నారాయణపురం, జూలై 27 ప్రభాతవార్త*

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల ముందు ఇచ్చిన కామారెడ్డి బిసి డిక్లరేషన్ అమలు చేయాలని బిజెపి ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు జక్కలి రాజు యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లే ముందు బిసి రిజర్వేషన్లను మరింత పెంచాలన్నారు. తెలంగాణలో అధిక జనాభా బిసిలు ఉన్నారని, వారికి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించా లన్నారు. బిసి విద్యార్థులకు ర్యాంకులతో సంబంధం లేకుండా ఉపకార వేతనాలను అందజేయాలని, ప్రతి జిల్లా కేంద్రంలో రూ.50 కోట్లతో జయశంకర్ ఐక్య బిసి భవన్ పేరుతో నిర్మిస్తామని హామీ ఇచ్చారని, వాటిని అమలు చేయాలన్నారు. గత ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో ఉద్యమాలను నిర్వహిస్తామన్నారు.

# పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన చిట్‌ఫండ్స్

**-చిట్టి సభ్యులను ఇబ్బందులకు గురిచేస్తున్న యజమానులు**

**-చిట్టి ఎత్తుకున్నా నెలలు గడిచినా డబ్బులు ఇవ్వని వైనం**

**-కొన్ని కంపెనీలు కంపెనీ పేరు మీదనే చిట్టిలు రాసుకుంటున్నారు**

*మహబూబాబాద్,జూలై27,ప్రభాతవార్త*

జిల్లాలో చిట్‌ఫండ్స్ కంపెనీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. మహబూబాబాద్ జిల్లాలో బజారుకు ఒక చిట్‌ఫండ్ కంపెనీ ఓపెన్ చేసి చిట్టి సభ్యులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. చిట్టి వేసేటప్పుడు కంపెనీ వారు సభ్యుని ఇంటికి పలుమార్లు తిరిగి చిట్టిలో చేర్చుకుంటున్నారు. చిట్టి సభ్యులు తమ అవసరాలైన పిల్లల చదువుల కొరకు, పెళ్లిళ్ల కొరకు, స్థలం కొనుగోలు తదితర అవసరాల నిమిత్తం చిట్టివేస్తారు. సభ్యులు తమ అవసరాల కోసం చిట్టి పాడిన అనంతరం అతనికి డబ్బులు ఇవ్వకుండా నానా కొర్రిలు పెడుతూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఎదో ఫంక్షన్ కొరకు చిట్టి తీసుకుంటే ఆ ఫంక్షన్ పూర్తి అయిపోయిన తర్వాత కూడా డబ్బులు అందడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిట్టిలో చేరుటప్పుడు ఒక మాట చేరిన తర్వాత మరోక మాట మాట్లాడుతున్నారని పలువురు సభ్యులు ఆరోపిస్తున్నారు. కొన్ని చిట్‌ఫండ్‌లు చిట్టి సభ్యులకు పాటపాడకుండా తమ చిట్‌ఫండ్ నుండి ఒకర్ని పాట పాడించి అవి కంపెనీకి




రాసుకుంటున్నారు. అదే చిట్టి సభ్యుడు పాడితే వెంటనే డబ్బులు ఇవ్వాల్సి వస్తుందని కంపెనీ పేరు అయితే చిట్టి పూర్తి అయిన తర్వాత చూడొచ్చు అనే దురుద్దేశ్యంతో చిట్టికంపెనీ యజమానులు కొంతమంది చిట్టి సభ్యులను మోసం చేస్తున్నారు. చిట్టి ఎత్తుకున్న సభ్యుడు జామీను పెట్టిన తర్వాత వారం పది రోజుల్లో ఇవ్వాల్సిన నిబందన ఉండగా ఆ నిబందనను తుంగలో తొక్కి మాకు డబ్బులు అంద లేదని వచ్చాక ఇస్తామని కుంటి సాకులు చెబుతూ కాలం వెల్లదీస్తున్నారని పలువురు సభ్యులు తీవ్రస్థాయిలో విమర్శిస్తున్నారు. అయితే కొన్ని చిట్‌ఫండ్ కంపెనీల యజమానులు తమ సొంత ప్రయోజనాల కొరకు వచ్చిన డబ్బులను తమ జల్సాల కొరకు వాడుకొని సభ్యులకు సరైన సమ యంలో డబ్బులు ఇవ్వకుండా తాము ఆడిందే ఆట పాడిందే పాట అన్న రీతిలో వ్యవహరిస్తున్నారని సభ్యులు ఆరోపిస్తున్నారు. కొన్ని చిట్‌ఫండ్‌లు చిట్టీ సభ్యులు పాట పాడి నెలలు గడిచినా వారికి డబ్బులు ఇవ్వకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తుంది. ఇప్పటికైనా సంబందిత అధికారులు విచారణ చేపట్టి చిట్టీ పాట పాడిన సభ్యులకు సరైన సమయంలో డబ్బులు అందేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

# సిపిఆర్‌పై అవగాహన కలిగి ఉండాలి

**-జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి**

*మహబూబాబాద్,జూలై27,ప్రభాతవార్త*

మనిషికి అకస్మికంగా కార్డియాక్ అరెస్ట్ జరిగినప్పుడు చేయాల్సిన సిపిఆర్‌పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి అన్నారు. ప్రపంచ కార్డియోపల్మోనరి రిససిటేషన్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం స్థానిక నలంద డిగ్రీ కళాశాలలో కరస్పాండెంట్ డోలి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సులో వారు పాల్గొని మాట్లాడుతూ సడెన్ కార్డియాక్ అరెస్ట్ అనేది గుండె లయ అపక్రమంగా మారడం కారణంగా గుండె పనులు ఆకస్మికంగా కోల్పో వడంతో శ్వాస ఆగిపోతుందని అటువంటి వ్యక్తి స్పృహ కోల్పోతాడని తక్షణ నిర్వహణ లేనట్లైతే ఆకస్మికంగా గుండెపోటుతో మరణానికి






దారితీస్తుందన్నారు. వేగంగా సరైన వైద్య సంరక్షణ అందించడం వలన బ్రతికే అవకాశం ఉంటుందన్నారు. కార్డియోపల్మోనరి రిససిటేషన్ చాతి దగ్గర నొక్కడం, రెస్క్యూ శ్వాసలు ఒకదాని తర్వాత ఒకటి ఇవ్వాలని, ఇవి అత్యవసర వైద్య సేవలు అందే వరకు శరీరమంతా ఆక్సిజన్‌తో కూడిన రక్తాన్ని ప్రసరింపజేయడంలో సహాయపడుతుందని తెలిపారు. వాస్తవానికి కార్డియోపల్మోనరి రిససిటేషన్, డిఫిబ్రిలేషన్ త్వరగా ప్రారంభించడం వలన 50శాతం వరకు బ్రతికే అవకాశం రేటును మెరుగుపరుస్తుందని అద్య యనాలు సూచిస్తున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం అధికారి నాగేశ్వ ర్‌రావు, డాక్టర్ శ్రావణ్‌కుమార్, డిప్యూటి మాస్‌మీడియా అధికారి ప్రసాద్, ఇంచార్జ్ డిపిహెచ్‌ఎన్‌వో మంగమ్మ, సబ్‌యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎంపిహెచ్‌ఈవో రామకృష్ణ, కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రసాద్, రవి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్లపైనే పశువులు...బెంబేలెత్తుతున్న జనం

**-వాహనచోదకుల నానా ఇక్కట్లు**

**-యజమానులకు పశువులపై పట్టింపు లేదా?**

*పరకాల-ప్రభాతవార్త*

రోడ్లపైకి పశువులు నడుస్తుండడంతో జనం బెంబేలెత్తి పోతున్నారు. ముఖ్యంగా వాహనచోదకులు పడరాని పాట్లు పడుతున్నారు.రాత్రి ఉదయం వేళల్లో రోడ్లపై పశువులు పడుకొని ఉండడంతో ప్రజలు,వాహనచోదకులు ఇక్కట్లు పడుతున్న సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని విమర్శలు ఉన్నాయి.ఆయా పశువుల యజమానులు పశువుల పట్ల అజాగ్ర త్తగగా ఉండకుండా ఎవరి పశువులను వారే జాగ్రత్తగా ఇండ్లలో కట్టివ సుకోకా, వదిలిపెట్టడంతో ఈ పరిస్థితి ఎదురైంది.పరకాల పట్టణ ప్రధాన రహదారి నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉంటుంది.ఈ రహదారిపై సుమారు 50ఆవులు, ఎద్దులు, చిన్న మగ, ఆడలేగలు (పశువులు) రాత్రి ఉదయం వేళల్లో పడుకొని ఉండడంతో ఇక్కడి జనం ఈ మార్గం ఉన్న వెళ్లే వాహనచోదకులు నానా పాట్లు పడుతున్నారు.ఈ పశువుల వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి.డివిజన్ కేంద్రమైన పరకాల పురపాలక సంఘం పరిధిలో ప్రతి ఆదివారం వారసంత జరుగుతుండడంతో పగట వేలల్లో పశువులు కొట్లాడుకొని వ్యాపారులపై,జనంపై పడ్డ సంఘటనలు ఉన్నాయి.ఈ సంఘటనలో చిరు వ్యాపారులు,అవసరాల నిమిత్తం సంతకు వచ్చే జనంకు తీవ్రగాయాలు తగిలి ఆసుపత్రిపాలై ఆర్థికంగా నష్టపోయారు.ఈ పశువుల వల్ల మోటారు సైకిళ్లు, కార్లు, ఇతర వాహనాలు దెబ్బతిన్న సంఘటనలు ఉన్నాయి.సంతలోని చిరు వ్యాపారులపై వారి సరుకులపై పశువులు పోట్లాడుకోని పడడంతో ఆర్థికంగా నష్టపోయారు.గత కొన్నేళ్లుగా పశువుల వల్ల రోడ్లు ప్రమాదాలు జరిగి ఆర్థికంగా వాహన చోదకులు తీవ్రంగా నష్టపోతూ వస్తున్నారు.ఈ మధ్యకాలంలో పదుల సంఖ్యలో పశువులు రోడ్లపై పగలు, రాత్రి వేళల్లో ఎక్కువడా పడుకొని ఉంటున్నాయి.కొన్ని పశువులు ఆకస్మాత్తుగగా రోడ్లపై రావడంతో రోడ్డు ప్రమాదాలు జరిగి వాహన చోదకులు,జనం నానా ఇబ్బందులు పడు తున్నారు. ఈ వ్యవహారంలో పట్టించుకునే నాదులే కరువయ్యారని ఆరోపణలు వస్తున్నాయి. ఇండ్లలో కట్టేసుకోవాలని వాహచోదకులు కోరారు. యాజమానులు పట్టించుకోకపోవడంతో మెయిన్ రోడ్డులో కూర గాయల మార్కెట్లు, హోటల్లు, పండ్ల వ్యాపారులు పాడైవని వ్యర్థ పదార్థాలను రోడ్లపై పారబోస్తుంటారు.వాటిని తీనేందుకు పశువులు ఎగబడుతుంటాయి.దీనివల్ల ట్రాఫిక్ సమస్యతో పాటు వాహనదారులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి.ఈ వ్యవహారంలో సంబంధిత అధికారులు తగిన చొరవ చూపి రోడ్లపై ఉంటున్న పశువుల యజమానులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరారు.



## జవహార్ నవోదయలో ప్రవేశాలకు ఆహ్వానం

**దరఖాస్తులకు ఆఖరి తేది సెప్టెంబర్ 9**

*హనుమకొండ ఎడ్యుకేషన్, జులై 27, ప్రభాతవార్త :*

జవహార్ నవోదయ విద్యాలయ మామునూరు నందు విద్యా సంవత్సరంలో ప్రవేశం పొందుటకు ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోగల ప్రస్తుత విద్యాసంవత్సరంలో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరుచున్నారు. దరఖాస్తులు స్వీకరించుటకు ఆఖరి తేదీ 16.09.2024 అభ్యర్థుల వయస్సు 01.05.2013 నుండి 31.07.2015 మధ్య జన్మించి ఉండాలి. మరియు ఉమ్మడి వరంగల్ జిల్లాలో 5వ తరగతి చదువుతూ ఉండవలెను. ప్రభత్వ / ప్రభుత్వ ఎయిడెడ్ / ప్రభుత్వ గుర్తింపు పొందిన / యన్.ఐ.ఓ.యస్. బి సర్టిఫికెట్ కోర్సు చదువుతున్న విద్యార్థులు అర్హులు. అర్హత కలిగిన విద్యార్థులు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.నవోదయా.జిఓవి.ఇన్ వెబ్‌సైట్‌లలో తగిన వివరములు నింపి సమర్పించగలరు. అన్లైన్లో దరఖాస్తులు చేయు సమయమునందు అభ్యర్థి తల్లి / తండ్రి తప్పక వెంట ఉండవలెను. అభ్యర్థి పాస్ పోర్ట్ సైజు ఫోటో మరియు అభ్యర్థి సంతకములు స్కాన్ చేసి అప్‌లోడ్ చేయవలసి ఉంటుంది. విద్యార్థులు అప్లికేషను సమర్పించు సమయంలో వారి యొక్క 3వ, 4వ మరియు 5వ తరగతి విద్యా సంవత్సరములు మరియు పాఠశాల యొక్క వివరాలను సరి చూసుకొని ఖచ్చితమైన వివరాలను నింపవలసిందిగా శ్రీమతి బి.పూర్ణిమ, ప్రిన్సిపల్, జవహర్‌నవోదయ విద్యాలయ, వరంగల్ గారు పత్రికా ప్రక టనలో తెలియజేసినారు. ఇంతర వివరములకు / సహాయమునకు హెల్ప్ లైన్ సెంటర్ 0870-2556373, 7981017658, 9152925129 సంప్రదించగలరు.

## ర్యాగింగ్ నిషేధ చట్టంపై విద్యార్థులకు అవగాహన

*జనగామ టౌన్, జూలై 27 ప్రభాతవార్త :*




ర్యాగింగ్ నిషేధ చట్టంపై విద్యార్థిని విద్యార్థులకు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఇ.సుచరిత అవగాహన కల్పించారు. జిల్లా న్యాయసేవా అధికారి సంస్థ ఆధ్వర్యంలో శనివారం జనగామ జిల్లాకేంద్రంలోని ఏబీవీ జూనియర్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈసదస్సుకు ముఖ్యఅతిథిగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి హాజరై మాట్లాడుతూ ర్యాగింగ్ చేయడం చట్టరిత్యా నేరం అని, దానివలన పిల్లల భవిష్యత్ పాడవుతుందని తెలిపారు. ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడినట్లయితే వెంటనే కళాశాల ప్రిన్సిపాల్ లేదా లెక్చరర్లకు తెలియచేయాలన్నారు. అదేవిధంగా పోక్సో (ద ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రొం సెక్సువల్ అఫేన్సెస్ యాక్ట్ 2012)పై విద్యార్థినులకు వారి రక్షణపై అనేక రకాల ఉదాహరణలతో వివరంగా తెలియచేశారు. బాలికలు ఇంటికి వెళ్లేటప్పుడు వారిని ఎవరు అనుసరిస్తున్నారో తెలుసుకోవాలని, చుట్టుపక్కల వారిని పరిశీలించాలన్నారు. ఒంటరిగా దూరప్రయాణాలు చేస్తున్న సందర్భంలో చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. విద్యార్థులు ముఖ్యంగా చదువుపై శ్రద్ధచూపాలని, తల్లిదండ్రులు, పెద్దవారు, టీచర్లు అనుభవంతో చెప్పే సూచనలు, సలహాలు అన్నీకూడా మనమంచికే అని ఆలోచించాలని తెలియచేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.కనకరాజు, అడ్వకేట్, చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం.రవీంద్ర, అడ్వకేట్, అసిస్టెంట్ డిఫెన్స్ కౌన్సిల్ ఇ.జోష్నా, అసిస్టెంట్ డిఫెన్స్ కౌన్సిల్ ఆర్.శ్రీహరి పాల్గొన్నారు.

## గురుకుల కళాశాల తనిఖీ చేసిన ఎంపిడివో

*పరకాల, జులై 27, ప్రభాతవార్త*

మండలంలోని మల్లక్కపేట బాలికల గురుకుల కళాశాలను ఎంపిడివో పెద్ది ఆంజనేయులు శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలో నెలకొన్న సమస్యలు, భోజన వసతిపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేస్తున్న వంటలను, కూరగాయలను పరిశీలించి పలు రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మెను ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలన్నారు. గురుకుల కళాశాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ గురుకుల కళాశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణవేణి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రైవేటు విద్యాసంస్థలపై విద్యార్థి సంఘాల ఆగడాలు నియంత్రించండి

## హనుమకొండ జిల్లా కలెక్టర్‌కు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రైవేటు కళాశాల యాజమాన్యం వినతి



*హనుమకొండ ఎడ్యుకేషన్, జులై 27, ప్రభాతవార్త :*

వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలపై విద్యార్థి సంఘాల ఆగడాలను నియంత్రించాలని వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రైవేటు జూనియర్ కళాశాలల యాజమాన్యం హనుమకొండ జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. శనివారం వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యం (టిపిజెఎంఎ) ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ వరంగల్ ఉమ్మడి జిల్లాలో ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా చిన్న మధ్య తరగతి ప్రైవేట్ జూనియర్ కళాశాలు నడుపుతూ మాకు మేము స్వయం ఉపాధి కల్పించు కుంటూ మాతోపాటు వేలాదిమందికి ప్రత్యక్షంగాను మరియు పరోక్షం గాను ఉపాధి కల్పిస్తూ అదేవిందగా కార్పొరేట్ కళాశాలలకు దీటుగా పేద మధ్యతరగతి విద్యారుథలకు విద్యార్థులకు మంచి విద్యను అందిస్తూ ఉత్తమ ఫలితాలు సాధిస్తూ రాష్ట్ర స్థాయిలో మరియు అంతర్జాతీయ స్థాయిలో విద్యార్థులను ఒక మంచి ఉన్నత స్థానంలో ఉండే విధంగా మేము కృషి చేస్తున్నామని అన్నారు. నిరుద్యోగులుగా ఉన్న మేము కళాశాలలో సబ్జెక్టు వారిగా విద్యార్థులకు విద్యను బోధిస్తూ కొంతమంది నిరుద్యోగ మిత్రులం కలిసి నిరుద్యోగ సమస్య నుండి బయటపడడానికి చిన్న, మధ్య తరగతి కళాశాలలు ఏర్పాటు చేసుకొని విద్యార్థులందరికి నాణ్యమైన విద్యను అందించే విధంగా కృషి చేస్తున్నామని కానీ ఇటీవల కొన్ని విద్యార్థి సంఘాల మరియు కుల సంఘాల నాయకులుగా చెప్పుకొని ఆర్టిఏ యాక్ట్ కింద నోటీసులు ఇస్తూ కొంతమంది కలిసి వచ్చి మా సంఘ సమావేశాలు ఉన్నాయని చందాల వసూళ్లకు తిరుగుతూ, చందాలు ఇయ్యలేని పరిస్థి తులలో అకారణంగా కాలేజీల ముందు ధర్నాలు చేస్తూ ప్రైవేట్ జూని యర్ కళాశాల యాజమాన్యాల అందరిని చాలా ఒత్తిడికి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మా ఇబ్బందిని మీ దృష్టికి తీసుకు వస్తున్నామని కావున విద్యార్థి సంఘ నాయకులను మరియు కుల సంఘ నాయకులను నియత్రించే విధంగా తగిన ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిపిజెఎం.ఏ నాయకులు ఎస్సార్ విద్యాసంస్థల ఛైర్మన్ ఏ వరదారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, ఏకశిలా విద్యాసంస్థల ఛైర్మన్ గారు తిరుపతిరెడ్డి, రిజోనెన్స్ రాజిరెడ్డి, ఫైన్ కుమార్, శివాని తాళ్ళపల్లి స్వావి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు అశోక్‌రెడ్డి, జె. రాజు, కరుణాకర్‌రావు, రామ్మూర్తి, సురేం దర్ రెడ్డి, జె.శివకుమార్, శ్రావణ్‌రావు పాల్గొన్నారు.

# వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



*వరంగల్ క్రైమ్, జులై 27, ప్రభాతవార్త :*

వివిధ సమస్యల కోసం బాధితులు డయల్ 100 ద్వారా వచ్చే ఫిర్యాదులపై అధికారులు, సిబ్బంది వేగంగా స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులు, సిబ్బందికి సూచించారు. వరంగల్‌పోలీస్ కమిషనరేట్ పరిధిలో విదులు నిర్వహిస్తున్న బ్లూకోల్ట్స్, పెట్రో కార్ పోలీస్ అధికారులతో వరంగల్ పోలీస్ కమిషనర్ శనివారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ముందుగా బ్లూకోల్ట్స్ పెట్రోకార్ పోలీస్ సిబ్బంది ప్రస్తుతం నిర్వహిస్తున్న విదులు తీరు తెన్నులపై అధికారులు వివరించడంతో పాటు ఫిర్యాదుదారులకు మరింత మెరుగైన సేవలిందిచేందుకుగాను తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అధికారులు సిబ్బంది సూచించారు. అనంతరం డయల్ 100 ఫిర్యాదులతో పాటు పెట్రోకార్ విధులు నిర్వహించే సమయంలో క్షేత్ర స్థాయిలో ఎదురౌవుతున్న సమస్యలను సిబ్బంది అధికారుల దృష్టికి తీసుకువెళ్ళారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ బ్లూకోల్ట్స్ సిబ్బంది సమయపాలన పాటిస్తూ, ఫిర్యాదులు వచ్చిన వెంటనే నిర్దేశించిన సమయాల్లో గ్రామీణా, పట్టణ ప్రాంతాల్లో డయల్ 100 ఫిర్యాదులపై స్పందించాలని, బ్లూకోల్ట్స్,పెట్రోకార్ సిబ్బంది కేవలం పెట్రోలింగ్ విదులే కాకుండా పోలీస్ స్టేషన్ పరిధలో శాంతి భద్రతలకు సబంధించి ముందస్తు సమాచారాన్ని సేకరించాలని, అలాగే కేడీలను, రౌడీ షీటర్లను నిరంతరం తనిఖీ చేయాలని, ముఖ్యంగా పెట్రోకార్, బ్లూకోల్ట్స్ సిబ్బంది కొన్ని సందర్భాల్లో సమయస్ఫూర్తి విదులు నిర్వహించాల్సి వుంటుందని అలాగే ప్రజలతో సున్నితంగా వ్యవహరిస్తూ పోలీస్ శాఖకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని, నిజాయితీతో విధులు నిర్వహిస్తూ ప్రతిభ కనబరిచిన సిబ్బంది రివార్డులు వుంటాయని పోలీస్ కమిషనర్ తెలాపారు. ఈ సమావేశంలో అదనపు డిసిపి రవి, ఏసిపిలు తిరుమల్, నందిరాం నాయక్, నర్సయ్య, భీంశర్మ, పార్థసారధి, జనార్ధన్ రెడ్డితో పాటు, ఐటీకోర్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్ రెడ్డితో పాటు వివిధ ఠాణా లకు చెందిన ఇన్స్‌పెక్టర్లు, ఎస్ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# వరంగల్ వార్త

## వరంగల్ జిల్లా పిఆర్‌టియు (తెలంగాణ)లో భారీగా చేరికలు

*హనుమకొండ ఎడ్యుకేషన్, జులై 27, ప్రభాతవార్త :*



వరంగల్ జిల్లా పిఆర్‌టియు తెలంగాణ శాఖలో శనివారం ఉపాధ్యాయుల భారీ సంఖ్యలో చేరారు. పిఆర్టియు తెలంగాణ వరంగల్ జిల్లా శాఖ పక్షాన సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు గాలి రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి పిలుపుమేరకు వరంగల్ జిల్లా లో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్య క్రమంలో జిల్లా అధ్యక్షులు కె.సంగీత, ప్రధాన కార్యదర్శి కె.శ్రీని వాస్‌రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు, ఎన్. రమేష్ జిల్లా కోశాధికారి, ఎం.సర్వేశ్వర్ మరియు రాయపర్తి మండల అధ్యక్షులు నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శి సునీల్ తదితరులు పాల్గొని సభ్యత్వ నమోదు చేయిం చడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు సంగీత మాట్లాడుతూ పండిట్లకు, పీడీలకు అప్గ్రేడేషన్ చేయించిన ఘనత రాష్ట్ర శాఖ అధ్యక్షులు గాలి రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి గారికి చెందుతుందని 15 రోజుల్లో ప్రతి పాఠశాలకు స్కావెంజర్లను నియమించే విధంగా చర్యలు తీసుకునేలా డీఎస్సీ 2003 ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ పాత పెన్షన్ వర్తించేలా క్రుపిచేస్తామని హామీ ఇచ్చారు. ఇందుకు ప్రోత్సహించిన రాష్ట్ర శాఖ అధ్యక్షులు గార్ల ఉమాకర్ తెలిపారు.

## వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### ..ములుగు కలెక్టర్ టిఎస్ ధివాకర

*ప్రభాతవార్త కన్నాయిగూడెం*

కన్నాయిగూడెం మండలంలోని ప్రజలు,అధికారులు గోదావరి వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలని ములుగు కలెక్టర్ టిఎస్ ధివాకర అన్నారు.వర్షలకారణంగామండలంలో కంతనపల్లి ,ఏటూర్ మధ్య ఉధృతంగా ప్రవాహిస్తున్నా కంతనపల్లి వాగును కలెక్టర్ పరిశీలించారు.వాగు వరద ఉధృతి తగ్గిన తర్వాత వాహనాల రాక పోకలుకోనసాగించాలని అధికారులకు,ప్రయాణికులకు సూచించారు.మరో రెండు రోజులు వర్షలు కురియనున్నా కారణంగామండలంలోని ప్రజలు,అధికారులు జాగ్రతగా ఉండాలని అన్నారు.అలాగే మండల ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలని అన్నారు.అలాగే మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామనికి చెందిన వరద భాధితులను లక్ష్మీపురంలో పునారవాస తరలించి తగిన వసతులు ఏర్పాటు చేసామని మండల ప్రత్యేక అధికారి వెంకటనారాయణ తెలిపారు.

# నడికూడలో అధిక ధరలకు మద్యం అమ్మకాలు

## సిండికేటుగా ఏర్పడి చుట్టు గ్రామాల బెల్ట్ షాపులకు విక్రయాలు

*నడికూడ,ప్రభాతవార్త:*



నడికూడ మండల కేంద్రంలో లైసెన్స్ గల వైన్‌షాపులో సపరేటు కౌంటర్ ఏర్పాటు చేసుకుని మండల చుట్టు పక్కల గ్రామాలకు ఎమ్మార్పీ కంటే అధిక ధరకు బెల్ట్ షాపులకు మద్యం విక్రయిస్తున్నారు.సిండికేట్ పేరుతో చుట్టు పక్కల గ్రామాల బెల్ట్ షాపులకు మద్యం విక్రయాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.నడికూడ కేంద్రంలో హుజురాబాద్ పరకాల మెయిన్ రోడ్డులో ఉన్న వైన్స్‌లో దర్జాగా సపరేటు కౌంటర్ ఏర్పాటు చేసుకుని సిండికేట్ పేరుతో అధిక ధరకు మద్యం విక్రయాలు జరుపుతున్నా అధికారులు మాత్రం 'మూమూలు' గానే తీసుకుంటూ చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారంటూ పలువురు ఆరోపిస్తున్నారు.అధికారుల అండదండలతో మద్యం సిండికేట్‌గా ఏర్పడి బెల్ట్ షాపులకు విక్రయిస్తుస్తూ ఓ ప్రవైట్ సైన్యంగా ఏర్పడి ఈ ప్రైవేటు సైన్యం గ్రామాల్లో తిరుగుతూ నడికూడ సిండికేటు నుండి కాకుండా ఇతర షాపుల నుండి మద్యం విక్రయించి బెల్ట్ షాపులో అమ్మకాలు చేస్తే వారిపై దాడులు చేసి బెదిరింపులకు గురి చేసి మద్యాన్ని సీజ్ చేస్తున్నట్టుగా తెలుస్తుంది.ఒక క్వార్టర్‌కు 20 రూపాయల అధిక ధరతో బెల్ట్ షాపులకు విక్రయించడంతో బెల్ట్ షాపులో వినియోగదారులకు మరింత రేటుకు దొరుకుతుంది.గ్రామాల్లో వ్యవసాయ పనులకు,కూలీ పనులు వెళ్లి ఇంటికి వచ్చే క్రమంలో వారికి బెల్ట్ షాపులు అందుబాటులో ఉండడంతో రోజంగా కష్టపడి సంపాదించిన దాంట్లో సగం అక్కడే ఖర్చు అవుతుంది.ఇది కొందరి సామాన్య కుటుంబాల జీవన పరిస్తితి అస్థవ్యస్తంగా మారుతుంది.అంతే కాకుండా బెల్ట్ షాపుల్లో అరువు కూడా దొరకడంతో ఖాతా పెట్టి మరీ మద్యం సేవించడం ఆ తర్వాత అప్పుల పాలవడం బెల్ట్ షాపుల్లో పెట్టిన ఖాతాలు కట్టలేని పరిస్తితిలో వారి జీవితం రోడ్డున పడుతున్నాయని సామాన్య కుటుంబాలు ఆవేదన చెందుతున్నారు.అంతే కాకుండా బెల్ట్ షాపుల్లో మద్యం అందుబాటులో ఉండడంతో యువత కూడా పెడదారి పడుతున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సంబందిత అధికారులు మద్యం సిండికేటుపై చర్యలు తీసుకొని బెల్ట్ షాపులను అరికట్టాలని పలువురు వేడుకుంటున్నారు.

### మద్యం సిండికేటుపై చర్యలు తీసుకోవాలి - వరికెల కిషన్‌రావు( రైతు రాష్ట్ర నాయకుడు)నర్సక్కపల్లి గ్రామం.



కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బెల్ట్ షాపులను అరికడతామని చెప్పడం జరిగింది కాని గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు ఏర్పాటు కావడం జరిగింది. అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు.ఒక క్వార్టర్‌కు ఎమ్మార్పీ రేటు కంటే 40 రూపాయలు అధికంగా బెల్ట్ షాపుల్లో దొరుకుంది.దీంతో గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా నిరుపేద రైతు కుటుంబాలు, వ్యవసాయ కూలీలపై అధిక భారం పడుతుంది. కాబట్టి మద్యం సిండికేటుపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.

# సీపీఆర్ చేసే విధానంపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

## -జడ్పీ సీఈవో అనిల్‌కుమార్



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

హఠాత్తుగా గుండెపోటు సంభవించడంతో ఆకస్మికంగా ఎంతో విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని, అలాంటి వారికి సీపీఆర్ చేసి రక్షించవచ్చని జడ్పీ సీఈవో అనిల్‌కుమార్ తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ హరీష్‌రాజ్ ఆధ్వర్యంలో వైద్యసిబ్బందికి సీపీఆర్ విధానంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి హాజరైన ప్రతీ ఒక్కరికి సీపీఆర్ విధానంపై వైద్యులచే శిక్షణ ఇప్పించారు. అనంతరం జడ్పీ సీఈవో మాట్లాడుతూ హఠాత్తుగా గుండెపోటు రావడంతో పడిపోయిన వారికి సీపీఆర్ ప్రాథమిక చికిత్సలా పనిచేస్తుందని, ప్రాణాలను రక్షించిన వారవుతారన్నారు. అందుకోసం సీపీఆర్ విధానంను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకపోవాలని, ఆసక్తి ఉన్నవారికి అవగాహన పరచాలన్నారు. అనంతరం దగ్గరలో ఉన్న ఆస్పత్రికి తరలించి పూర్తిస్థాయిలో వైద్యచికిత్స అందించడంద్వారా విలువైన ప్రాణాలను రక్షించడంతోపాటు ప్రాణదాతగా నిలుస్తారన్నారు. డాక్టర్లు, ఆశ కార్యకర్తలకు సీపీఆర్ విధానంపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి వినోద్‌కుమార్, డాక్టర్లు, వైద్యసిబ్బంది, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిధుల దుర్వినియోగంపై డీఎల్‌పీఓ విచారణ

*రఘునాథపల్లి, జూలై 27 ప్రభాతవార్త :*



మండలకేంద్రంలోని గ్రామపంచాయతీలో నిధుల దుర్వినియోగం జరిగాయని స్థానికులు ఇచ్చిన పిర్యాదు మేరుకు డీఎల్‌పీఓ పార్థసారథి శనివారం విచారణ చేపట్టారు. గ్రామానికిచెందిన ఠాకూర్ జ్ఞానేష్, మొగుళ్లపల్లి సంతోష్, శాడ శ్రీనివాస్ ముఖ్యమంత్రి ప్రజాదర్బార్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు గ్రామపంచాయతీని ఆయన సందర్శించారు. ఈసందర్భంగా ఫిర్యాదులో పేర్కొన్న నిధుల దుర్వినియోగం, అక్రమ నిర్మాణాలు, నకిలీ బిల్లులు పాల్పడిన విషయంపై పూర్తిస్థాయిలో ఆరాతీసి పంచాయతీ రికార్డులను పరిశీలించి అసంతృప్తి వ్యక్తంచేశారు. గ్రామ తాజా మాజీ సర్పంచ్ పోకల శివకుమార్ గ్రామపంచాయతీలో అక్రమాలు జరగలేదని, పాలనపరంగా మాత్రమే నిధులను ఖర్చుచేశానని తెలుపుతూ గతంలో అధికారులు విచారణ చేపట్టిన పత్రాలను డీఎల్‌పీఓకు అందించారు. పన్నెండు అంశాలతో కూడిన ఫిర్యాదులు తన దృష్టికి వచ్చాయని, నిధుల దుర్వినియోగంపై ఖచ్చితమైన సమాచారం కావాలని, మూడురోజుల్లో విచారణ మళ్లీ చేపడుతానని స్పెషల్ ఆఫీసర్ రాజేందర్, ఎంపీఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి కవితకు సూచించారు.

## సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

*పాలకుర్తి, జూలై 27 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండల సేవాలాల్ సేన కమిటీ ఆధ్వర్యంలో సేవాలాల్ సేన రాష్ట్ర సభను జయప్రదం చేయాలని కోరుతూ రాజీవ్ చౌరస్తాలో శనివారం కరపత్రాలను విడుదల చేశారు. సేవాలాల్ సేన మండల అధ్యక్షుడు భూక్య ప్రవీణ్‌నాయక్, సేవాలాల్ విద్యార్థిని సేన జిల్లా కార్యదర్శి లావుద్య అనిల్‌చౌహాన్ మాట్లాడుతూ సేవాలాల్ సేన త్రిసభ్య కమిటీ ఆదేశానుసారం ఆగస్టు 9వ తేదీన బాబుజగ్జీవన్‌రామ్ భవన్ సరూర్‌నగర్‌లో జరగబోయే ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాల్సిందిగా సేవాలాల్ సేన సైనికులకు, అనుబంధ సంఘ నాయకులకు, మేధావులకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన ప్రతీ హామీలను వెంటనే అమలుచేయాలని కోరుతూ గిరిజన లంబాడీలకు అన్నిరంగాలలో సముచిత స్థానం కల్పించాలని డిమాండ్‌చేశారు. నూతనంగా ఏర్పడ్డ తండా గ్రామపంచాయతీలను రెవెన్యూ పంచాయతీలుగా గుర్తించి తండా అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేయాలని, పంచాయతీ పరిధిలో అన్ని శాఖల ఉద్యోగాలు గిరిజనులచే భర్తీచేయాలని, మైదాన ప్రాంత గిరిజనులకోసం ప్రతీ జిల్లా కేంద్రంలో ఐటీడీఏ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కునుసోతు భిక్షపతి, బానోతు రఘునాయక్, కునుసోతు హుస్సేన్, జాటోతు బాలాజీ, ముడావత్ సోమేశ్, ముడావత్ శ్రీకాంత్, బానోతు శ్రీధర్, ముడావత్ ప్రవీణ్ పాల్గొన్నారు.



## బురదమయమైన రోడ్డుపై నాట్లువేసి నిరసన

*తరిగొప్పుల, జూలై 27 ప్రభాతవార్త :*



భారతీయ జనతా యువమోర్చమండల అధ్యక్షుడు జంగా వీరకుమార్ ఆధ్వర్యంలో బురదరోడ్డుపై వరినాట్లు వేస్తూ శనివారం నిరసన వ్యక్తంచేశారు. ఈసందర్భంగా జంగా వీరకుమార్ మాట్లాడుతూ మండలకేంద్రం నుంచి అంకుశాపూర్ వెళ్లే రోడ్డు మార్గం గుంతలమయంగా ఉన్నదని, దీనికి తోడు వర్షాకాలం కావడంతో రోడ్డు బురదమయంగా మారి వాహనదారులకు, వ్యవసాయ పొలాలకు వెళ్లే రైతులకు, బడిపిల్లలకు ఇబ్బందికరంగా ఉందని, బురద రోడ్డుపై ప్రయాణీకులు జారిపడి ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రజలు పలుమార్లు అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకునే వారే కరువయ్యారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు చోద్యం చూడకుండా రోడ్డు బాగుచేసి సమస్యను పరిష్కరించాలని కోరారు. బీజెవైఎం ఉపాధ్యక్షుడు పెద్దబోయిన రాజుయాదవ్, బూత్ అధ్యక్షుడు బి.శ్రీకాంత్, కొన్నెరాజు, అనిల్, రామ్‌బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

## సోషల్‌మీడియా కోఆర్డినేటర్లకు దిశా నిర్దేశం చేసిన ఝాన్సీరెడ్డి

*దేవరుప్పుల, జూలై 27 ప్రభాతవార్త :*




దేవరుప్పుల మండలకేంద్రంలో మండల కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో శనివారం మండలపార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో నిర్వహించిన సోషల్‌మీడియా సమావేశంలో ముఖ్య అతిథిగా పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సోషల్ మీడియా ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రజలకు నిత్యం తెలియచేయాలని ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా పనిచేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో బడుగు బలహీనవర్గాలకు పెద్దపీట వేసిందని, భూమిలేని రైతు కూలీలకు ప్రతియేటా 12వేల రూపాయలు ఇస్తుందని, రైతులకు రెండు లక్షల రునమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌పార్టీకి దక్కుతుందన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో మరింత ఉత్సాహంతో పనిచేయాలన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, కాంగ్రెస్‌పార్టీ సీనియర్ ముఖ్యనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## రైతు రుణమాఫీపై జిల్లావ్యవసాయాధికారి రైతులతో ముఖాముఖి

*రఘునాథపల్లి, జూలై 27 ప్రభాతవార్త :*



మండలంలోని శ్రీమన్నారాయణపురం గ్రామానికి శనివారం జనగామ జిల్లా వ్యవసాయాధికారి వినోద్‌కుమార్ సందర్శించి గ్రామంలోని రైతులను కలిసి రుణమాఫీ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పంటల సాగు విధానం తెలుసుకుని పలు సలహాలు సూచనలు ఇచ్చారు. రైతులు ఎరువుల కొనుగోలు చేసేటప్పుడు ఖచ్చితంగా ఆధార్‌కార్డు తీసుకెళ్లాలని సూచించారు. ఎరువులకు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఈఓ సుస్మిత, రైతులు మాచర్ల శ్రీనివాస్, కొమురజి, రాంనర్సయ్య, భిక్షపతి, యాదగిరి, సిద్దిరెడ్డి మహేందర్‌రెడ్డి, వీరస్వామి, భాస్కర్, శ్రీను, సత్తయ్య, బీరయ్య రైతులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంపై కాంగ్రెస్ ప్రభుత్వం సవతితల్లి ప్రేమ

*బచ్చన్నపేట, జూలై 27 ప్రభాతవార్త :*

రాష్ట్ర బడ్జెట్‌లో జనగామ నియోజకవర్గంపై సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని బీజేపీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప ఆరోపించారు. శనివారం మండలకేంద్రంలో బీజేపీ నాయకులు బీరప్ప విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో జనగామ నియోజకవర్గానికి కానీ జిల్లాకు కానీ ఇచ్చిన నిధులు ఏమీలేవని, జనగామ ప్రాంత నిరుద్యోగ యువత ఇండస్ట్రియల్ కారిడార్ వస్తుందని ఆశించారన్నారు. పరిశ్రమల స్థాపనకు అన్నివనరులు ఉన్న జనగామ జిల్లాను విస్మరించడం ఇక్కడి నాయకుల చేతకాని తనానికి నిదర్శనం అన్నారు. జనగామను పర్యాటకంగా పారిశ్రామికంగా అభివృద్ధి చేయాల్సి ఉన్నాకూడా పట్టించుకున్న పాపాన పోలేదని, ఇక్కడి స్థానిక ఎమ్మెల్యేకు హైదరాబాద్‌లోని తన ఆస్తులపై ప్రేమ ఉంది కానీ ఇక్కడి ప్రజలపై ప్రేమలేదన్నారు. కాంగ్రెస్, టీఆర్ఎస్ ఆధిపత్య రాజకీయ పోరువలన జనగామ ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ఏమిచ్చిందని మాట్లాడుతున్న వారు వాస్తవ విషయాలను తెలుసుకుని మాట్లాడాలన్నారు. గుండుసున్న ఇచ్చిందని మాట్లాడుతున్న విలువ 1,50,000కోట్లకు ఉంటుందని, గ్రామాలలో ఉపాధి హామీ పైసలు, గ్రామ, పట్టణాల్లో ఇందిరమ్మ ఇళ్లలో ఉన్న ఆవాస్‌యోజన, పేద ప్రజలకు ఆయుష్మాన్‌భారత్‌కార్డు ద్వారా పదిలక్షల ఉచిత వైద్యం, రాష్ట్రం జరుగుతున్న జాతీయ రహదారుల నిర్మాణం, సమ్మక్కసారలమ్మ పేరుమీద గిరిజన యూనివర్సిటీ, పంటనష్టపరిహారాలు, బీమా యోజన, సడక్‌యోజన నిధులు, గ్రామాల అభివృద్ధికోసం ప్రతినెల కేంద్ర ప్రభుత్వ నిధులు ఉన్నాయన్నారు. ఈరోజు గ్రామాలు కానీ పట్టణాలు కానీ అభివృద్ధి చెందాయంటే కేంద్ర ఆర్థికసంస్థ నరేంద్ర మోడీఇచ్చే పైసలతోనే అనే విషయాన్ని మరవద్దన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు చిమ్ముల నరేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు పెండెం నాగేష్, సందెలరాము, సద్దిసోమిరెడ్డి, జూకంటి గణేష్, ఎస్సీమోర్చ సురేష్, రాంబాబు, నరేష్, సాయి, తేజ పాల్గొన్నారు.



# మండలంలో ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

ఖానాపురం, జులై 27, ప్రభాతవార్త



వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద శనివారం మండలంలో వివిధ కార్యాలయాల్లో షాపులలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. మండలంలోని అశోక్‌నగర్ గ్రామంలో గల సైనిక్‌స్కూల్‌లో ఇటీవల వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాకుండా నాటిన మొక్కను విద్యార్థులు దత్తత తీసుకోవాలని సూచించారు. ఈ విధంగా చేసినట్లయితే ఆ చెట్లకు విద్యార్థుల పేరుతో నామకరణం చేయడం గురించి ఆలోచిస్తామని తెలిపారు. మండల కేంద్రంలోని ఉపాధిహామి భవనంలో పరిశీలించారు. పలు సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. పోయిన బ్యాటరీల గురించి ఆరా తీసినట్లు సమాచారం. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సిబ్బంది గురించి అడిగి తెలుసుకున్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు బేకరి షాపులను పరిశీలించారు. ఇందిరా మహిళా శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామీణ మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ సత్యశారద అన్నారు. డీఆర్‌డీవో కౌసల్యదేవి, సైనిక సంక్షేమ పాఠశాల కళాశాల సంచాలకులు శ్రీనివాస్, అదనపు డీఆర్డీవో రేణుకు, ఎంపిడివో, ఎంపివో తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 30న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

నర్సంపేట, జులై 27,ప్రభాతవార్త



పంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలని ఈనెల 30న ఛలో హైదరాబాద్ కార్య క్రమాన్ని విజయవంతం చేయండి అని సిఐటియు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య అన్నారు. శనివారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ యూనియన్(సిఐటియు) నర్సంపేట మండలంలో కుమ్మరి రాజు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి చాగంటి వెంకటయ్య హాజరై మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు అనేక సంవత్సరాలుగా వివిధ పంచాయతీలలో పనిచేస్తూ కనీస వేతనంగాని ఉద్యోగ భద్రత గాని పర్మినెంట్ గాని పీఎఫ్ఈఎస్ సౌకర్యాలు గాని ఎటువంటి నోచుకోక గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 51మల్టీ పర్పస్ వర్కర్ విధానం తీసుకొచ్చి కట్టు బానిసలుగా సమయపాలన లేకుండా ఉదయం నుండి రాత్రి వరకు వెట్టి చాకిరి చేయిస్తూ ఇబ్బందులు పాలు చేశారన్నారు. ఈనెల 30న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని కార్మిక వర్గం అందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన మండలిని ఎన్నుకున్నారు. అధ్యక్షులు కుమ్మరి రాజు, ఉపాధ్యక్షులు వేల్పుల రవి, దౌడు పద్మ, ప్రధాన కార్యదర్శి బోళ్ల పరుశరాములు, సహాయ కార్యదర్శి చెలువేరు రాధా, ప్రచార కార్యదర్శి పామూరు రవి, కోశాధికారి కుమ్మరికుంట్ల సదానందం కమిటీ సభ్యులు మేకల రాజు, బానోతు శంకర్, చిన్నపెల్లి లత, గజ్జి రామారావు, అమ్మదాల రాంబాబు, గర్వందుల రఘు కమిటీని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సౌరబ్ రాజు, దార్ల రాము, కుమ్మరి పెద్ద రాజు, బానోతు రాజేందర్, చిన్నపెల్లి లత తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా సమగ్ర అభివృద్ధిని విస్మరించిన రాష్ట్ర బడ్జెట్

**-ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**

నర్సంపేట, జులై 27, ప్రభతవార్త



వరంగల్ జిల్లా సమగ్ర అభివృద్ధిని రాష్ట్ర బడ్జెట్ విస్మరించిందని ఎంసిపిఐ యు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలయ్యే విధంగా రాష్ట్ర బడ్జెట్‌ను సవరించి ఇచ్చిన మాటలను నిలుపుకోవాలని లేకపోతే తగిన గుణపాఠం తప్పదని ఆయన హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో చారిత్రాత్మక వరంగల్ జిల్లా అభివృద్ధికి ఎలాంటి నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటు అన్నారు. అలాగే ఉపాధి పరిశ్రమల రూపకల్పనలకు, కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలను, నిరుద్యో గులకు, మహిళలకు, కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు అనుగుణంగా బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం అన్యాయం అన్నారు. గత నియంతృత్వ పాలన నుంచి విముక్తి అయి ప్రజా పాలన ఏర్పాటు చేస్తాం అని చెప్పుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ ఆచరణలో కేసీఆర్‌కు, రేవంత్ రెడ్డి పాలనకు ఏ మాత్రం తేడా లేదని అందుకు ప్రత్యక్ష నిదర్శనం ఈ రాష్ట్ర బడ్జెట్ అని వరంగల్ జిల్లా అభివృద్ధికి కనీస కేటాయింపులు చేపట్టలేదని, ఈ బడ్జెట్లో సమతుల్యత, శాస్త్రీయత, వికేంద్రీకరణ లోపించిందని అంకెల్లో గారడి, మాటల్లో గొప్ప, చేతల్లో దిబ్బగా ఉందని అన్నారు.

## ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

చెన్నారావుపేట, జులై 27, ప్రభాతవార్త



పంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ఈ నెల 30న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సిఐటియు) యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్బదాసి అశోక్ అన్నారు. మండలంలోని పాపయ్యపేటలో మండల అద్యక్షుడు కంచ దుడయ్య అధ్యక్షతన శనివారం జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గ్రామ పంచాతీ ఉద్యోగ కార్మికులు గత 40 సంవత్సరాలుగా పనిచేస్తున్న వారి పెండింగ్ వేతనాలు చెల్లించాలని ప్రభుత్వమే నేరుగా గ్రాంటు మంజూరు చేసి ప్రతి నెల మొదటి తారీకున వేతనాలు చెల్లించాలని కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. పంచాయతీలలో పని చేయుచున్న అర్హత కలిగిన ఇతర సిబ్బందిని గుర్తించి పర్మినెంట్ చేయాలన్నారు. అలాగే పంచాయతీ సిబ్బంది అందరికీ ఇన్సూరెన్స్ సౌకర్యం 5లక్షల రూపాయలు అమలు చేయాలన్నారు. కాగా రాష్ట్రంలో ఉన్న గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులందరూ తన హక్కుల కోసం తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. గుండె ఐలయ్య, బొక్కల శ్యాం కుమార్, జన్ను శ్రీను, కన్నం యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ ఉపాధ్యాయులకు త్వరలో మినిమం టైమ్ స్కేలు

నల్లబెల్లి, జులై 27, ప్రభాతవార్త



2024 సభ్యత్వ పక్షోత్సవంలో భాగంగా శనివారం భోజన విరామ సమయంలో నల్లబెలిల కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ఏ సునీత అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో నల్లబెల్లి మండల అధ్యక్షులు నకిరెడ్డి మహేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పిఆర్టీయు రాష్ట్ర నాయకత్వం చర్చించి త్వరలో కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం టైమ్ స్కేలు, రాష్ట్ర ఉపాధ్యాయులకు నగదు రహిత హెల్త్ కార్డులు ఇప్పించుటకు పిఆర్టియు కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల ప్రధాన కార్యదర్శి ఉడుత రాజేందర్, మండల కార్యదర్శి బానోతు కృష్ణ, మండల మహిళ కార్యదర్శి శ్రీమాతా, కవిత, శృతి, జమున, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మిపురం గ్రామంలో వికలాంగుల బస్‌పాస్‌మేళా

దుగ్గొండి, జులై 27, ప్రభాతవార్త

మండలంలో లక్ష్మిపురం గ్రామంలో నర్సంపేట ఆర్టీసి ఆధ్వర్యంలో వికలాంగుల బస్‌పాస్ మేళా శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ ప్రసన్నలక్ష్మి మాట్లాడుతూ అర్హులైన వికలాంగులు కన్సీజన్ బస్‌పాస్‌లను వినియోగించుకోవాలన్నారు. సదరన్ సర్టిఫికెట్ ఆధార్‌కార్డు, రెండు పాస్‌ఫోటోలను తీసుకొని వికలాంగుల బస్‌పాస్ పొందాలన్నారు. అసిస్టెంట్ మేనేజర్ భవాణి, బస్‌పాస్‌ల ఇంచార్జి సముద్రాల రవీందర్, పర్లపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## ఉద్యోగ విరమణ అనివార్యం

నర్సంపేట, జులై 27, ప్రభాతవార్త



ప్రభుత్వ ఉద్యోగులకు ఉద్యోగ విరమణ అనేది అనివార్యమని ప్రముఖ వ్యాపార వేత్త శింగిరికొండ మాధవశంకర్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేసిన తెలుగు పండిట్ కృష్ణారావు ఉద్యోగ విరమణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కృష్ణారావును శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. అనంతరం మాధవశంకర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు అంకిత భావంతో సేవలందిస్తే వారిని జీవితకాలం గుర్తుపెట్టుకుంటారన్నారు. ముఖ్యంగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగే వారు విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దితే వారికి ఎంతో పున్యముంటుందన్నారు. ఈ కార్యక్రమంతో రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గందం నరేందర్, వికాస తరంగిణి కన్వీనర్ డాక్టర్ నందకిషోర్, ఎఎస్ఆర్ సేవా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు ఎర్రబోయిన రాజశేఖర్, కొర్ర సారయ్య, రంగనాథ్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి

**-బిఆర్‌టియు వరంగల్ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు**

నర్సంపేట, జులై 27, ప్రభాతవార్త

నర్సంపేట మున్సిపాలిటీలో పనిచేస్తున్న శానిటేషన్ మరియు ఇతర విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులకు రెండు నెలలుగా వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారని బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. 180మంది కార్మికులు దళిత బలహీన వర్గాలకు చెందిన కార్మికులు ఉన్నారని నెల జీతం మీదనే ఆధారపడి కుటుంబాలు జీవనం గడుపుతున్నారని ఇలాంటి పరిస్థితులలో నెలల తరబడి వేతనాలు రాక బయట అప్పులు చేసి ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాల కోసం మున్సిపల్ అధికారులను అడుగుతే ఎస్‌టిఓకు చెక్కులు రాశామని ప్రభుత్వమే డబ్బులు చెల్లించాలని అంటున్నారు. కావున వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ట్రెజరీ ద్వారా మున్సిపల్ కార్మికులకు వేతనాలు అందే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి ఆరు నెలలకు కార్మికులకు ఇచ్చే సబ్బులు, నూనె, గ్లౌజులు, సేఫ్టీ పరకరాలు ఇవ్వాలని అన్నారు. వర్షాకాలం ప్రారంభమై వర్షాలు తీవ్రంగా పడుతున్నందున కార్మికులకు రైన్ కోట్లు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం సమ్మయ్య, అధ్యక్షుడు బొచ్చు భాస్కర్, ఉపాధ్యక్షుడు అలువాల రాజు, దాడువాయి యూనియన్ రాష్ట్ర నాయకులు పెరమాండ్ల రవి, బిఆర్‌టియు డివిజన్ నాయకులు తడిగొప్పుల రణదీష్, రమేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ స్థాయి పరీక్షల కొరకు విద్యార్థులను సమాయత్తం చేయాలి

భూపాలపల్లి, జూలై27, ప్రభాతవార్త




జాతీయ స్థాయి పరీక్షల కొరకు విద్యార్థులను సమాయత్తం చేయాలని ఎ.ఎం.ఓ కాగిత లక్ష్మణ్ కోరారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ఎంపిక కాబడిన ప్రాథమిక పాఠశాలల రిసోర్స్ పర్సన్‌లకు శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సాధన పరీక్ష కొరకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ నవంబర్‌లో జరగబోయే జాతీయ సాధన పరీక్షలో ప్రాథమిక స్థాయిలో 3వ తరగతి విద్యార్థులలోని అభ్యసన సామార్థ్యాలను జాతీయ స్థాయిలో పర్యవేక్షించనున్నారని అన్నారు. శిక్షణ పొందిన రిసోర్స్ పర్సన్‌లు కాంప్లెక్స్ స్థాయిలో ఉపాధ్యాయులందరికి శిక్షణ ఇచ్చి జాతీయ సాధన పరీక్ష కొరకు విద్యార్థులను సమాయత్తం చేయాలని కోరారు. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసి సృజనాత్మకను జోడించి పరీక్షలకు సన్నద్ధం చేయాలని సూచించారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మిప్రసన్న మాట్లాడుతూ జ్ఞానం అనేది ఒక చెక్కు చెదరని గుప్తనిది అని, విద్యార్థుల్లో అంతర్గతంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌లు స్వామి, మదుసూదన్, రతన్‌సింగ్, రామయ్య, కిషన్‌రెడ్డి, తిరుపతి, రఘునందన్, శ్రీకాంత్, జిల్లా పరీక్షల సహాయకులు కుసుమ కృష్ణమోహన్ తదితరులు పాల్గోన్నారు.

## భరతనాట్యంలో దూసుకుపోతున్న త్రిపుర శ్రీ శివానంద

### నేడు గౌతమి నంద అవార్డు ప్రధానం

### పలు ప్రదర్శనలతో ఆకట్టుకున్న వైనం

భూపాలపల్లి, జూలై27, ప్రభాతవార్త



భరతనాట్యంతో పలు ప్రదర్శనలు ఇచ్చిన త్రిపుర శ్రీ శివానంద గౌతమి నంద పురస్కారం 2024కు ఎంపికయింది. విశ్వ విఖ్యాత ఆర్ట్స్ అండ్ కల్చరల్ అకాడమి శ్రీ గోమేశ్వర గో సంరక్షణ సమితి సంయుక్త అద్వర్యంలో హైదరాబాద్ త్యాగరాయ గాన సభ ఉత్తమ భరత నాట్యం విభాగంలో భూపాలపల్లి పట్టణంకు చెందిన త్రిపుర శ్రీ శివానందకు పురస్కార రాజపత్రం గౌతమి నంది అవార్డును గెలుచుకున్నది. ఈ ఆవార్డుకు ఎంపికైన త్రిపుర శ్రీ శివానంద హైదరాబాద్‌లోని త్యాగరాజ గాన సభలో అవార్డును ప్రధానం చేయనున్నారు. భూపాలపల్లి సింగరేణిలోని స్టాఫ్‌నర్స్‌గా పనిచేస్తున్న పోతుగంటి స్వేత కూతురు త్రిపుర శ్రీ శివానంద పట్టణంలోని బిట్స్ పాఠశాలలో 4వ తరగతి చదువుతుండగా భరతనాట్యంలో తన ప్రావిణ్యంను చాటుతున్నారు. ఇప్పటి వరకు కాళేశ్వరంలో జరిగే శివరాత్రి ఉత్సవాల్లో, సింగరేణి ఆద్వర్యంలో చేపట్టే సింగరేణి డే కార్యక్రమాల్లో, గణపతి నవరాత్రి ఉత్సవాల కార్యక్రమాల్లో త్రిపుర శ్రీ శివానంద భరతనాట్యంతో పలువురి ఆకట్టుకుంటున్నది. కాగా రవీంద్రభారతీలో జరిగిన కార్యక్రమంలో భరతనాట్యంలో తనదైన ప్రతిభను కనబరచగా ఈ అవార్డుకు ఎంపికైంది. భూపాలపల్లి ప్రాంతంకు చెందిన త్రిపుర శ్రీ శివానంద ఉత్తమ భరత నాట్యం అవార్డు ఎంపిక కావటం పట్ల పలువురు హర్షం వ్యక్తం ప్రకటిస్తున్నారు.

## ఉపాధ్యాయ సంఘాల ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన మోడల్ పాఠశాల ఉపాధ్యాయులు

### -రెగ్యులర్ పీజీటీ, టీజీటీల

### సమస్యలు పరిష్కరించలేదని నిర్ణయం

గణపురం, జూలై 27, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో పనిచేస్తున్న రెగ్యులర్ పిజీటి, టీజీటి ఉద్యోగులు ఉపాధ్యాయ సంఘాల ప్రాథమిక సభ్యత్వానికి శనివారం మూకుమ్మడిగా రాజీనామా చేసినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. మోడల్ పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ..గత 11 సంవత్సరాలుగా బదిలీలు, 010, కారుణ్య నియామకాలు, హెల్త్ కార్డులకు నోచుకొక అనేక ఇబ్బందులకు గురవుతన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలను పరిష్కరించడంలో ఉపాధ్యాయ సంఘాలు విఫలమైనందువల్ల పిఆర్టియూ, యుటిఎఫ్, టిఎంఎస్టిఎ, పిఎంటిఎ, టిఎంఎస్టిఎఫ్ సంఘాల ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. లావణ్య, సదానందం, చైతన్య కుమార్, భవానీ, శ్రీలత, రాజేంద్ర ప్రసాద్, నవీన్, ఉమారాణి, పి. బాలస్వామి, దేవకిదేవి, స్వాతి, చండీప్రియ, లక్ష్మన్, లావణ్య, భాస్కర్, శ్వేతా యాదవ్ పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐని కలిసిన కాంగ్రెస్ మండల ప్రతినిధి మల్లికార్జున గౌడ్

గణపురం, జూలై 27, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌కు నూతనంగా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌గా భాద్యతలు స్వీకరించిన రేఖ అశోక్‌ను కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు పోషాల మహేష్ గౌడ్, సోషల్ ఎస్‌పి విభాగం నాయకులు దూడపాక దుర్గయ్య మార్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. సందర్భంగా మండలంలో ప్రజలకు నిత్యం అందు బాటులో ఉండి, సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు.

## జాతీయ మహానంది పురస్కారానికి రెన్‌స్టార్ డ్యాన్స్ అకాడమి విద్యార్థులు ఎంపిక

భూపాలపల్లి రూరల్, జూలై 27, ప్రభాతవార్త



జాతీయ మహానంది పురస్కారానికి రెన్ స్టార్ డ్యాన్స్ అకాడమి విద్యార్థులు ఎంపిక అయినట్లు రెన్‌స్టార్ డ్యాన్స్ అకాడమి డాన్స్ మాస్టర్ టి నాని తెలిపారు. ఈ సందర్భంగా రెన్‌స్టార్ డ్యాన్స్ అకాడమి డాన్స్ మాస్టర్ టి నాని మాట్లాడుతూ...ఈ నెల 28వ తేదిన విశ్వ విఖ్యాత ఆర్ట్స్ అండ్ కల్చరర్ అకాడమి సంస్థ వారు పలు ఆధ్యాత్మిక సేవా రంగాలలో రాష్ట్ర కళా ఉత్సవాలలో పలు నృత్య ప్రదర్శనలు చేసేందుకు గుర్తించి నృత్య విద్యార్థులు అయినటువంటి త్రిపుర, స్టార్లియ, అద్విక, హర్షిని, మేఘన, శ్రీ హర్షిని, నిహీరా, దేవర్శిని, భవ్య, శ్రీ ఆధ్యా, వినీషా, భవిష్య, రియాన్షి, ఆరోహిలకు జాతీయ మహానంది ఆవార్డు పురస్కారాన్ని త్యాగరాజ గాన సభ, చిక్కడపల్లి, హైదరాబాదు నందు, తెలంగాణ ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా అందుకుంటారని పేర్కొన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూర్ నగర్‌లో గత 8 సంవత్సరాలుగా విశిష్ట సేవలు అందిస్తూ ఎందరో విద్యార్థులను నృత్య కళాకారులుగా తీర్చిదిద్దుతున్న డాన్స్ మాస్టర్ శ్రీనాని గారికి, వారి విద్యార్థులకు మహా నంది పురస్కారం రావడం పట్ల పలువురు అభినందిస్తున్నారు.

## మండల పంచాయతీ అధికారి ఉపేంద్రయ్య బదిలీ

కాటారం, జూలై 27, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల పంచాయతీ అధికారిగా విధులు నిర్వర్తించిన ఆర్ ఉపెంద్రయ్య ఖమ్మం బదిలీ అయ్యారు. సాదారణ బదిలీల్లో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి ఖమ్మంకు బదిలీ అయినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల పంచాయతీ అధికారి ఉపేంద్రయ్య మాట్లాడుతూ... విధినిర్వహణలో సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు.

# జయశంకర్ వార్త

జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## ఎస్ఆర్ డిజీలో ఘనంగా బోనాల పండుగ

భూపాలపల్లి, జూలై27, ప్రభాతవార్త



భూపాలపల్లి పట్టణంలోని ఎస్ఆర్ డిజి పాఠశాలలో శనివారం బోనాల పండుగ కార్యక్రమంను ప్రిన్సిపాల్ దిడ్డి సంజయ్‌కుమార్ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆషాడ మాసంలో ప్రారంభించి శ్రావణమాసం వరకు జరుపుకుంటామని, వర్షాలు బాగా కురువాలని పంటలు బాగా పండాలని, ప్రజలు ఎటువంటి అనారోగ్యాలకు గురికాకుండా ఉండాలని అమ్మవారిని కోరుకుంటారని అన్నారు. పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గోన్నారు.

## ప్రవేటీకరణ వల్ల సింగరేణి మనుగడకు ప్రమాదం

భూపాలపల్లి, జూలై27, ప్రభాతవార్త




ప్రవేటీకరణ మూలంగా సింగరేణి మనుగడకు తీవ్ర ప్రమాదం ఉందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ భూపాలపల్లి బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్ అన్నారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓసీపీ 03 లో ప్రవేటీకరణ విధానంను నిరసిస్తూ అసిస్టెంట్ బ్రాంచీ సెక్రటరీ మదుగాని విజేందర్ ఆద్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టిన అనంతరం గని మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కేటికే ఓసీపీ 3లోని 2 సీంను ప్రవేటీకరణ చేయటం సరికాదని, సింగరేణి కార్మికులతో పనుల చేయించాలని డిమాండ్ చేశారు. సింగరేణి యాజమాన్యం తీసుకున్న నిర్ణయం వలన కార్మికులు తీవ్రంగా నష్ట పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. కేటికే ఓసీపీ 03లోని 2వ సీంను ప్రవేట్ పరం చేస్తే ఏఐటియుసి ఆద్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచీ సెక్రటరీ సుధాకర్‌రెడ్డి, నాయకులు పి శ్రీనివాస్, ఫిట్ కార్యదర్శి ఎల్ శంకర్, సంగే శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గోన్నారు.

## లంబాడి సామాజిక వర్గానికి రాష్ట్ర క్యాబినెట్లో మంత్రి పదవి ఇవ్వాలి

భూపాలపల్లి రూరల్, జూలై 27, ప్రభాతవార్త

భూపాలపల్లి జయశంకర్ జిల్లా నుండి లంబాడి సామాజిక వర్గానికి రాష్ట్ర క్యాబినెట్లో మంత్రి పదవి ఇవ్వాలని శనివారం చలో ఢీల్లో కార్యక్రమంలో భాగంగా వివిధ లంబాడి సంఘాల ఆధ్వర్యంలో మా సామాజిక వర్గానికి రాష్ట్ర క్యాబినెట్లో ఒక మంత్రి పదవి ఇవ్వాలని కోరుతూ ఢీల్లీలోని ఏఐసీసీ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. బంజారా గిరిజన విద్యార్థి జిల్లా సమైక్య అధ్యక్షులు నంగవత్ భాస్కర్ నాయక్, వివిధ బంజారా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# చెరువులో మట్టిని మాయం చేస్తున్న దళారులు

మహబూబాబాద్,జూలై27,ప్రభాతవార్త

మండలంలోని బేతోలు గ్రామ రెవెన్యూ పరిధిలోని నల్లకుంట చెరువులో కొందరు దళారులు అక్రమాలకు పాల్పడుతూ మట్టిని మాయం చేస్తున్నారని బేతోలు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు సిరికొండ కృష్ణయ్య ఆరోపించారు. శనివారం సంబందిత వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలోని మత్స్యకార్మికులకు, రైతులకు జీవనాధారంగా ఉన్న నల్లకుంట చెరువులో రజాలిపేటకు చెందిన కొందరు దళారులు గత రెండు రోజుల నుండి ట్రాక్టర్లతో మట్టి తీసుకొచ్చి పూడ్చివేసి ఆక్రమించేందుకు కుట్ర చేస్తున్నారన్నారు. చెరువులో అక్రమాలకు



పాల్పడుతున్నా ఇరిగేషన్ ఈఈ పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా స్పందించి ఇరిగేషన్ ఉన్నతాధికారులు, రెవెన్యూ అధికారులు స్పందించి వారిపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, రామారావు, సంపత్, యాకన్న, వెంకన్న తదితరులు ఉన్నారు.

## నాణ్యమైన మందులను విక్రయించాలి

మరిపెడ,జూలై27,ప్రభాతవార్త



రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలను సరసమైన ధరలకు విక్రయించాలని మండల వ్యవసాయ అధికారి బోడ వీరాసింగ్ వ్యాపారస్తులను ఆదేశించారు. శనివారం మున్సిపాలిటి కేంద్రంలో మరిపెడ మండల ఫర్టిలైజర్స్ ఫెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ అసోసియేషన్ మండల కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడువుతేది ముగిసిన మందులను విక్రయించరాదన్నారు. ప్రభుత్వం గుర్తించిన క్రిమిసంహారక మందులను మాత్రమే రైతులకు విక్రయించాలని అధిక ధరలకు విక్రయిస్తే సహించేది లేదన్నారు. నోటీస్‌బోర్డుపై ధరల పట్టికను, స్టాక్ రిజిస్టర్‌లను నమోదు చేయాలన్నారు. అసోసియేషన్ మండల అధ్యక్షుడు కాలం శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి, హరీష్, సురేందర్, ప్రసాద్, అంబరీష, శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## కేంద్ర,రాష్ట్ర బడ్జెట్‌లో వికలాంగులకు మొండిచేయి

కురవి,జూలై27,ప్రభాతవార్త




కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వికలాంగులకు మొండిచేయి చూపారని వికలాంగుల సంఘం రాష్ట్ర నాయకులు సయ్యద్ ఖాజా విమర్శించారు. శనివారం ఆయన మాట్లాడుతూ బడ్జెట్‌లో దామాషా ప్రకారం దివ్యాంగులకు ఐదుశాతం నిధులు కేటాయించాలని ప్రభుత్వాలు మాత్రం పైసా కూడా పెంచలేదన్నారు. గత ఎన్నికల్లో దివ్యాంగులకు 6వేల పెన్షన్ ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక అమలు చేయడంలో విఫలమయ్యారన్నారు. తక్షణమే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి వికలాంగులకు బడ్జెట్‌లో 5శాతం నిధులు కేటాయించి పెన్షన్‌ను 6వేలు పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కందిపాటి ఉమేష్, మల్లికార్జున్, వెంకన్న, సీతారామయ్య, శ్రీనివాస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆజాక్స్ మెషిన్ ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

నెక్కొండ, జూలై 27, ప్రభాతవార్త

నెక్కొండ మండలం సాయిరెడ్డి పల్లి గ్రామంలో అప్పలరావుపేట మాజీ ఎంపీటీసీ మచ్చ వీరన్న కొనుగోలు చేసిన అజాక్స్ మిషన్‌ని నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి



అశోక్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లావుడ్య తిరుమల్, కాంగ్రెస్ మండల నాయకులు కుసుమ చెన్నకేశవులు, కేవి సుబ్బారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి, పోలిశెట్టి భాను ప్రకాష్, ఈదునూరి దిలీప్, రామారావు రాము, వెంకటాపురం మాజీ సర్పంచ్ వంగాల బాబు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## వర్కింగ్ జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు కల్పించాలి

గార్ల, జూలై27 ప్రభాతవార్త:




ఏజన్సీ మండలాల్లోని వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఏర్పాటు చేసి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని టియుడబ్ల్యూజే(ఐజెయు) జిల్లా సహాయ కార్యదర్శి రావూరి ప్రశాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టియుడబ్ల్యూజే (ఐజెయు) మండల కన్వీనర్ రూపన్ శంకర్, కో-కన్వీనర్ నేలం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏజన్సీ మండలాల్లోని వర్కింగ్ జర్నలిస్టుల ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతు శనివారం మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా తహశీల్దార్ కార్యాలయం వరకు బైక్‌ర్యాలీ నిర్వహించి అనంతరం తహశీల్దార్ రవీందర్‌కు వినతి పత్రం అందించారు. ఈసందర్బంగా జిల్లా కౌన్సిల్ సభ్యులు తోడేటి రాముతో కలిసి వారు మాట్లాడుతు అనునిత్యం ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా ఉంటు ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటు ప్రజా సమస్యలు ప్రభుత్వానికి తెలియపరుస్తూ పరిష్కారంలో కీలక పాత్ర వహిస్తున్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో వెనకడుగు వేయకుండా పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ప్రతి ఒక్కరికి అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ప్రత్యేక కోటా ఏర్పాటు చేయాలని, కుటుంబాలకు ఉచితంగా విద్య, వైద్యం, ప్రయాణం సౌకర్యం కల్పించాలని కోరారు. తాళ్ళూరి కొండల్‌రావు, మాదా శ్రీకాంత్, దువ్వా సతీష్, ఎడ్ల రాజశేఖర్, వల్లపుదాసు వెంకటేశ్వర్లు, తేజావత్ తరుణ్, ఈశ్వరలింగం, వజ్రం నాగేశ్వరావు, పిడుగు సురేందర్, తదితరులున్నారు.

## నర్సంపేట అసెంబ్లీ ఇంచార్జ్‌గా గొడిశాల అశోక్ కుమార్

నర్సంపేట, జూలై 27, ప్రభాతవార్త



నర్సంపేట అసెంబ్లీ ఇంచార్జ్‌గా గొడిశాల అశోక్ కుమార్ నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు కాట కుమారస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి మన్యం వీరేందర్ రెడ్డి, జిల్లా ఇంచార్జ్ పూర్ణకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా గొడిశాల అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వం కొందరు అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజలకు సంక్షేమ పథకాలు లబ్ది చెందడం లేదన్నారు.ఇకనైనా ప్రభుత్వం మంచి ఉద్దేశంతో ఎన్ని పథకాలు అమలు చేసినప్పటికీ అధికారులు కొందరు అలాసపాలు చేస్తున్నారన్నారు.ఈ నిర్లక్ష్య ధోరణిలో బ్రహ్మాస్త్రం సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం సెక్షన్ 6(1) ప్రకారం కోరిన సమాచారం ప్రభుత్వ అధికారి 30రోజుల రోజు లోపల ఇవ్వకుంటే గవర్నమెంట్ మెమో ఆధారగా పీఎస్‌లో అతనిపై కేసు నమోదు చేసి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసినట్లయితే అధికారి జరుమాన మరియు విధుల నుండి తొలగించడం జరుగుతుందన్నారు.ప్రతి సామాన్యుడు చట్టంపై అవగాహన తెచ్చుకొని వజ్రాయుధములు వాడుకొని సమస్యలు పరిష్కారం చేసుకునే ఏకైక బ్రహ్మాస్త్రం నాకు ఈ పదవి బాధ్యతలు ఇచ్చిన ముఖ్యంగా జాతీయ అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్‌కి రాష్ట్ర అధ్యక్షుడు ఏలిగండ్ల వెంకటేష్‌కి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ జిల్లా ప్రతినిధులకు అందరికీ అభినందనలు తెలిపారు.



## రుణమాఫీ సందేహాలపై గ్రీవెన్స్‌సెల్ ఏర్పాటు

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జూలై27,ప్రభాతవార్త

జిల్లాలోని రైతులకు పంట రుణాల మాఫీపై సందేహాల నివృత్తి కోసం జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసినట్లు జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు ఎలాంటి అనుమానాలు ఉన్నా గ్రీవెన్స్ సెల్ నెంబర్:08719-240941కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవాలన్నారు. ఉదయం 10గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. అదేవిధంగా క్లస్టర్ స్థాయిలో రైతువేదికలో ఏఈవోను, మండలంలో వ్యవసాయ అధికారిని, డివిజన్ స్థాయిలో సహాయ సంచాలకులను సంప్రదించాలని సూచించారు.

## మహిళా చట్టాలపై అవగాహన సదస్సు

### -ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మౌనిక

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జూలై27,ప్రభాతవార్త

స్త్రీ చట్టాలపై మహిళలందరు అవగాహన కలిగి ఉండాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మౌనిక అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ బాలికల ఫార్మసీ కళాశాలలో



విద్యార్థులకు మహిళా చట్టాలపై అవగాహన కల్పించి చైతన్యపరిచారు. బాలికలకు ఫోక్సో చట్టం, బాలకార్మికచట్టం, బాల్య వివాహాలు, మహిళల అక్రమ రవాణా తదితర ఆకృత్యాల గురించి విద్యార్థినిలకు వివరించారు. అంతకుముందు జైల్లో జైల్ అదాలత్ నిర్వహించి 3కేసులను పరిష్కరించారు. దాసరి నాగేశ్వర్‌రావు, కళాశాల ప్రిన్సిపల్ స్వప్నరెడ్డి, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడొద్దు

### -పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్

మహబూబాబాద్,జూలై27,ప్రభాతవార్త



విద్యార్థు లకు సకాలంలో ధృవీకరణ పత్రాలు అందజేయకుండా వారి జీవితాలతో చెలగాటం ఆడొద్దని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ తహశీల్దారు కార్యాలయంలో ఓ మహిళా అధికారి విద్యార్థుల ధృవీకరణ పత్రాల విషయంలో ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ధరఖాస్తులను రిజెక్ట్ చేస్తుందని ఆరోపించారు. విద్యార్థులు పై చదువుల నిమిత్తం ధరఖాస్తు చేసుకోగా సర్టిఫికెట్లు సకాలంలో అందక వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. తక్షణమే విద్యార్థులకు ధరఖాస్తు చేసుకున్న వాటి ధృవపత్రాలు అందజేయాలని లేనియెడల విద్యార్థులతో కలిసి ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిద్దు, హేమంత్, అఖిల్, ప్రణయ్, రామ్ తదితరులు పాల్గొన్నారు.

## మేర సంఘం నూతన మండల కమిటీ ఎన్నిక

మరిపెడ,జూలై27,ప్రభాతవార్త

మేర సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు సోమ కోటేశ్వరరావు ఆదేశాల మేరకు శనివారం ఎన్నికల పరిశీలకుడు మల్లికార్జున ఆధ్వర్యంలో మరిపెడ నూతన మండల మేర



కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షునిగా గుంటి రవి, ఉపాధ్యక్షులుగా వెన్ను ఉపేందర్, కోశాధికారిగా మామిడిశెట్టి విజయ్, ప్రధాన కార్యదర్శిగా కీర్తి నర్సింగరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రవి మాట్లాడుతూ మేర సంఘం హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన మేర సంఘం వారికి అందేవిధంగా కృషిచేస్తానని తెలిపారు. మా ఎన్నికకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.

# విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలి : జడ్జి సరిత

నెల్లికుదురు, జూలై 27, ప్రభాతవార్త




విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ వహించి, ర్యాగింగ్‌లకు దూరంగా ఉండి జీవితంలో తాము అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని తొర్రూరు కోర్టు జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయసేవా సంస్థ చైర్మెన్ మట్ట సరిత అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో, వెలుగు కార్యాలయంలో మహిళా సంఘాల సభ్యులతో మండల న్యాయసేవాసంస్థ తొర్రూరు ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిధిగా విచ్చేసిన సంధర్భంగా జడ్జి మాట్లాడుతూ... ర్యాగింగ్‌కు పాల్పడితే చట్ట రీత్యా చర్యలు ఉంటాయన్నారు. మహిళలపై గృహా హింస ప్రోత్సహించినా, జరిపినా శిక్షార్హులౌతారన్నారు. గృహ హింస చట్టాలపై మహిళలకు అవగాహణ కల్పించారు. ఈ కార్యక్రమంలో స్దానిక కోర్టు అడ్వకెట్లు, ఎస్సై రమేష్‌బాబు, కళాశాల ఇంచార్జీ ప్రిన్సి పాల్ కవిరాజు, కళాశాల అద్యాపకులు, ఏపిఎం వరుదయ్య, సంఘం అధ్యక్షురాలు కవిత, పోలీసులు రాంబాబు, యాకస్వామి, కిరణ్ కుమార్, మహిళా పోలీస్ రమ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ఘనంగా అబ్దుల్ కలాం వర్ధంతి

ఇనుగుర్తి, జూలై 27, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని పెద్దభస్టాండ్ చౌరస్తాలో ఏపిజే అబ్దుల్ కలాం వర్ధంతిని అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షులు పప్పుల వెంకన్న ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ దార్ల రాంమూర్తి, బేతమల్ల చంద్రయ్య, చిన్నాల కట్టయ్య, గండు నాగన్న, పింగిలి శ్రీనివాస్, మాలతు మంగ్యా, గుండ్రంపల్లి దేవెందర్, సూర్య నాయక్, ఎండి పాష తదితరులు పాల్గొన్నారు.

## నూతన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

చిన్నగూడూరు, జూలై26, ప్రభాతవార్త

నూతన చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని చిన్నగూడూరు ఎస్సై ఝాన్సీ, షీ టీం ఎస్సై సునందలు అన్నారు. శుక్రవారం జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ ఆదేశానుసారం జిల్లా అధనపు ఎస్పి చెన్నయ్య ఆధ్వర్యంలో మండలంకేద్రంలోని జెడ్పిహెచ్‌ఎస్ పాఠశాలలో సైబర్‌క్రైమ్స్, మూడనమ్మకాలు, బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులతో ఫోన్‌కాల్స్, వాట్సప్‌కాల్స్ మాట్లాడోద్దని సూచించారు. సైబర్ నేరాలు, లా అండ్ ఆర్డర్ సేవలు, 1930, ఫోక్సో చట్టం, బాల్యవివాహాల చట్టం, లేబర్ చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. వ్యక్తిగత ఫోటోలను సోసల్‌మీడియాలో పోస్టు చేయోద్దన్నారు. ఎవరైనా బ్లాక్‌మెయిల్ చేస్తే వెంటనే షీ టీమ్స్‌ను సంప్రదించాలన్నారు. షీ టీమ్ వాట్సప్ నెంబర్: 8712656935, 7901142009కు సమాచారం ఇవ్వాలని సూచించారు. అనంతరం కళాజాత బృందం చేత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం రవికుమార్, షీ టీమ్ సిబ్బంది రమేష్, పార్వతి, భరోసా లీగల్ అడ్వైజర్ సాహిత్య, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహణ కలిగి ఉండాలి

దంతాలపల్లి, జూలై 27, ప్రభాతవార్త



సైబర్ నేరాలతో ఇటీవల అనేక మంది మోసానికి గురౌతున్నందున ప్రతి ఒక్కరికి సైబర్ నేరాలపై అవగాహణ కలిగి ఉండాలని తొర్రూరు సిఐ రాజీవ్ అన్నారు. శనివారం మహబాద్ జిల్లా సైబర్ నేరాల నిపుణులు చిర్ర సతీష్ ఆధ్వర్యంలో స్దానిక ఇంచార్జ్జి ఎస్సై రాజు, ఏఎస్సై చందర్‌తో కలిసి స్థానిక పోలీస్ స్టేషన్లో సైబర్ నేరాల నివారణ అనే పోస్టర్‌ను సిఐ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమాజానికి సరికొత్త సవాల్‌గా సైబర్ నేరాలు మారాయన్నారు. ఈ క్రమంలో ప్రతి ఒక్కరు సైబర్ నేరాలపై అవగాహణ పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం జిల్లా సైబర్ నేరాల నిపుణులు సతీష్ మాట్లాడుతూ.... అన్‌లైన్‌లో ఎవ్వరిని గుడ్డిగా నమ్మి, మోసగాండ్ల చేతిలో చిక్కొద్దన్నారు. అపరిచిత వ్యక్తులు బ్యాంక్ ఓటిపిలను చెప్పొద్దన్నారు. సైబర్ నేరాలపై అవగాహణ కలిగి ఉన్నప్పుడే మనల్ని మనం రక్షించుకోగలుగుతాం అన్నారు. సైబర్ నేరగాండ్ల చేతిలో మోసపోతున్నది ఎక్కువగా చదువుకున్న వారే కావడం బాదాకరం అన్నారు. సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహణ కల్గి ఉన్నచో సైబర్ నేరాల రహిత భారతదేశం కోసం పాటుపడ్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీసులు రాజు, యాకన్న, భగ్గు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

దంతాలపల్లి, జూలై 27, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన నెమ్మది సాయిలు (70)అనారోగ్యంతో శనివారం మృతి చెందటంతో మండల కేంద్రానికి చెందిన సామాజిక విద్యావేత్త సేను రాకేష్ మృతదేహానికి పూలమాల వేసి నివాళ్ళర్పించిన అనంతరం మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో మార్త శ్రీనివాస్, భూతం రామారావు, ఫరీదుల మదు, నెమ్మది ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బురుద రోడ్లతో తండా వాసుల ఇబ్బందులు

ఇనుగుర్తి, జూలై 27, ప్రభాతవార్త



గతవారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు బురధ రోడ్లపై గిరిజనులు నాట్లు వేసి నిరసన తెలుపుతన్న వైనం మండలంలో ఇటీవల కోమటిపల్లి గ్రామశివారు కోక్య తండాలో జరుగగా, శనివారం మండలంలోని లాలుతండా గ్రామపంచాయతీ పరిధిలోని రూప్లా తండాలో చోటుచేసుకోగా గిరిజనులు బురుదగా ఉన్న మట్టిరోడ్లపై నాటు వేశారు. బడికిపొయే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని అవేదన వ్యక్తం చేస్తున్నారు. గత బిఅర్‌ఎస్ ప్రభుత్వంలో రూ. 45లక్షల బిటి రొడ్డు పనులు ప్రారంభించిన గుత్తెదారు రోడ్డుకు ఇరువైపుల మట్టిన తవ్వి రొడ్డు నిర్మాణంను అసంపూర్తిగా వదిలేయడంతో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు మట్టంతా కరిగి బురధమయమై ఇబ్బందులకు గురౌతున్నామని, అధికారులు, ప్రతినిధులు స్పందించి తండాలకు బురధరోడ్డు లేకుండా పనులు చేపట్టాలని తండావాసులు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ధారవత్ సీత, నీలమ్మ, కవిత, శంకర్, బానోతు నిమ్మ, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## సత్రంకాలనీ అంగన్‌వాడీలో పిల్లలచే విద్యాబోధన

జనగామ టౌన్, జూలై 27 ప్రభాతవార్త :



జనగామ జిల్లాకేంద్రంలోని సత్రంకాలనీలోగల అంగన్‌వాడీ కేంద్రంలో ఈసీసీ డే, పేరెంట్స్ మీటింగ్‌ను అంగన్‌వాడీ టీచర్ వి.స్వర్ణలత ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా అంగన్‌వాడ కేంద్రంలోని పిల్లలచే వారి తల్లిదండ్రుల ముందు కథలుచెప్పించడం, పాటలు పాడించడం, రైమ్స్ చెప్పించడం జరిగిందన్నారు. అదేవిధంగా కేంద్రానికి కొత్తగా నమోదైన పిల్లలకు అక్షరాభ్యాసం చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఆయా ప్రమీల, లక్ష్మీ, తల్లులు పాల్గొన్నారు.

## నవోదయ విద్యాలయ ప్రవేశాలకు దరఖాస్తు ఆహ్వానం

హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త:

జవహార్ నవోదయ విద్యాలయ మామునూరు నందు విద్యా సంవత్సరంలో ప్రవేశం పొందుటకు ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో గల ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరించుటకు సెప్టెంబర్ 16 వరకు గడువు ఉన్నట్లు ఇందుకు గాను 01-05-2013 నుండి 31-07-2015 మధ్య జన్మించి ఉండవలెను, ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఐదవ తరగతి చదువుతూ ఉండవలెను. ప్రభుత్వ/ ప్రభుత్వ ఎయిడెడ్/ ప్రభుత్వ గుర్తింపు పొందిన/ఎన్ఐఓఎస్‌బి సర్టిఫికెట్ కోర్సు చదువుతున్న విద్యార్థులు అర్హులన్నారు. అర్హత కలిగిన విద్యార్థులు వైబ్‌సైట్‌లలో తగిన వివరములు నింపి సమర్పించి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ బి.పూర్ణిమ అన్నారు.

## మానవత్వం చాటుకున్న యువకుడు

ఇనుగుర్తి, జూలై 27, ప్రభాతవార్త



మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి సమయంలో ఓ వృద్దురాలు మతిస్దిమితం కోల్పొయి అంబేడ్కర్ సెంటర్లో ఆకలి తీర్చుకోవడం కోసం పలువుర్ని డబ్బులు అడుగుతుంటే చలించిన అ యువకుడు మండల కేంద్రానికి చెందిన వెంపటి సందీప్ ఆమేకు భోజన సదుపాయాన్ని కల్పించి మానవత్వం చాటుకున్నాడు. ఇది గమనించిన పలువురు గ్రామస్తులు అభినందిస్తున్నారు.

## కాంగ్రెస్‌పార్టీ ఎస్టీసెల్ జిల్లా కోఆర్డినేటర్‌గా కూరాకుల సుభాష్

బచ్చన్నపేట, జూలై 27 ప్రభాతవార్త :





కాంగ్రెస్‌పార్టీ ఎస్టీసెల్‌జనగామ జిల్లా కోఆర్డినేటర్‌గా కూరాకుల సుభాష్‌ను నియమించినట్లు కాంగ్రెస్‌పార్టీ ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు నునావత్‌సుమన్‌నాయక్ తెలిపారు. శనివారం పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరిప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలపార్టీ అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందించారు. ఈసందర్భంగా సుభాష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ప్రతీ ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**- ఎస్టీసెల్ మండల అధ్యక్షుడిగా కూరాకుల రవి..:**

కాంగ్రెస్‌పార్టీ ఎస్టీసెల్ మండల కమిటీని ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా మండలకేంద్రానికి చెందిన కూరాకుల రవిని పార్టీ ఎస్టీసెల్ మండల అధ్యక్షునిగా నియమించినట్లు కాంగ్రెస్‌పార్టీ ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు నునావత్‌సుమన్‌నాయక్ తెలిపారు. పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరిప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలపార్టీ అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందించారు. ఈసందర్భంగా రవి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ప్రతీ ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పోచన్నపేటలో వనమహోత్సవం

బచ్చన్నపేట, జూలై 27 ప్రభాతవార్త :



మండలం లోని పోచన్న పేటలో చింతల విజయలక్ష్మీ, చింతల అపర్ణ, చింతల రమ్య పొలంలో 14ఎకరాల విస్తీర్ణం లో ఆయిల్‌పామ్ మొక్కలు మెగా ఆయిల్‌పామ్ ప్లాంటేషన్ వనమహోత్సవంలో భాగంగా శనివారం నాటడం జరిగింది. జిల్లా ఉద్యాన వన అధికారి కెఆర్.లత, జిల్లా ఆయిల్‌పామ్ ఇన్‌చార్జి హదస్స, హార్టికల్చర్ ఆఫీసర్ రవికాంత్, ఎఈవో హారిక, ఫీల్డ్ ఆఫీసర్ శశి, రైతులు జనార్దన్‌రెడ్డి, బాలచందర్, మల్లేశ్, నారాయణ, బాలయ్య, వివరాములు, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## దాడి ఘటనలో ఇరువురి రిమాండ్

దేవరుప్పుల, జూలై 27 (ప్రభాతవార్త) :
దేవరుప్పుల మండలంలోని సీత్య తండాలో గుగులోతు ఉపేందర్, గుగులోతు దేవేందర్‌లు ఈనెల 4వ తేదీన గుగులోతు తారమ్మ, గుగులోతు మాన్‌సింగ్‌లను కర్రలతో దాడి చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేయగా వారిని శనివారం జిల్లా కోర్టు మెజిస్ట్రేట్ ముందు హాజరు పర్చగా జిల్లా కోర్టు వారికి 14రోజుల రిమాండ్ విధించినట్లు ఎస్ఐ సృజన్‌కుమార్ తెలియచేశారు. ఈసందర్భంగా ఎస్ఐ సృజన్‌కుమార్ మాట్లాడుతూ దేవరుప్పుల మండలకేంద్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు దారితీసే విధంగా ప్రవర్తించిన, అసంఘటిత కార్యక్రమాలకు పాల్పడిన వారిపై చట్టరీత్యా కఠినచర్యలు



ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో కానిస్టేబుళ్లు శ్యామ్, యాకూబ్, యాకేష్, మసూద్ పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి

చెన్నారావుపేట, జూలై 27, (ప్రభాతవార్త)
విద్యుత్ షాక్ తగిలి రైతు మృతి చెందిన సంఘటన మండలంలోని కోనాపురం గ్రామంలో శనివారం నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన తుమ్మలపల్లి రాజిరెడ్డి(52) అనే రైతు రోజు మాదిరిగానే తన వ్యవసాయ బావి వద్దకు వెళ్లాడన్నారు. సమీపంలోని ఇప్పలకుంట వద్ద తన పంట పొలం పనుల్లో భాగంగా నీళ్ల పట్టేందుకు విద్యుత్ వైర్లను సరి చేస్తున్నాడన్నారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడన్నారు. మృతుడికి భార్య కుమారుడు ఇద్దరు కుమార్తెలున్నారు. కాగా వ్యవసాయ పనులు చేసుకుంటూ అక్కడికక్కడే మృతిచెందిన రాజిరెడ్డి మృతితో గ్రామంలో విషాద ఛయలు అలుముకున్నాయి.



## గుడుంబా తయారి సామాగ్రి పట్టివేత

నెక్కొండ, జూలై 27, (ప్రభాతవార్త)



మండలంలోని గొట్టకొండ గ్రామ శివారు దాద్యతండాలో అక్రమంగా నిల్వ చేసి గుడుంబా తయారి సామాగ్రిని ఎస్ఐ మహేందర్ సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. నమ్మదగిన సమాచారం మేరకు నిల్వ ఉంచిన నల్లబెల్లం, పట్టికలను ఏవన్ మాలి బాలాజీ అనే వ్యక్తి నుంచి ఎనిమిది క్వింటాళ్ల నల్లబెల్లం, 10 క్వింటాళ్ల పట్టికను స్వాధీనం చేసుకున్నట్లు ఇట్టి సరుకును జాటోతు బిక్షపతి వద్ద నుండి కొనుగోలు చేసినట్లు ఒప్పుకోగా ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ లో మౌలిక వసతులు కల్పించాలి

### కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్

హనుమకొండ ఎడ్యుకేషన్, జూలై 27, (ప్రభాతవార్త) :



హనుమకొండ జిల్లాలోని పలు సంక్షేమ హాస్టల్లో ప్రభుత్వం వెంటనే మౌలిక వసతులు కల్పించాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్ డిమాండ్ చేశారు. శనివారం కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపియస్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్ బాలుర, బాలికల, ఎస్ఎంఎస్ హాస్టల్ సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ హాస్టల్లో మౌలిక సదుపాయాల సమస్యలని పరిష్కారం చేయాలి (కెవిపియస్) డిమాండ్ చేస్తూ హనుమకొండ ఎస్టీ బాలికల హాస్టల్ మరియు గిరిజన హాస్టల్ ఎస్ఎంఎస్ హాస్టల్లో రెండు బృందాలుగా ఏర్పడి ఈ సర్వేలు నిర్వహించారు. వచ్చిన సమస్యలపై కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్ మాట్లాడుతూ గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకి హాస్టల్లో ఉన్న పిల్లలు ఉంటున్న గదులకి వెంటిలేషన్ సరిగ్గా లేకపోవడం, అలాగే దోమలు, ఈగలు, బాత్రూమ్స్, డోర్ లేకపోవడం వండుతున్న భోజనంలో సరిఅయిన పోషక పదార్థాలు నాణ్యమైన భోజనాన్ని అందించడంలో వార్డెన్స్ మౌలిక సదుపాయాలని కల్పించడంతో అనేక రకాలుగా విద్యార్థి విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా కేవిపిఎస్ సర్వే బృందాల దృష్టికి వచ్చిన సమస్యలు కొన్ని హాస్టల్లో సొంత భవనాలు లేక కనీసం మరుగుదొడ్లు లేకపోవడంతో విద్యార్థులు బహిర్భూమికి వెళ్లాల్సిన అవసరం వస్తుందని విద్యార్థులు బయటికి పోవడం వల్ల పాములు, తేళ్ళు, భయం వెంటాడుతుందని వెంటనే ఈ అత్యవసర సమస్యల్ని పరిష్కారం చేయడం కోసం అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. సరియైన భవనాలలో వర్షం ముప్పుకు గురికాకుండా సానిటేషన్ సమస్యలులేకుండా వైద్య సౌకర్యాలు అందించడం కోసం ప్రయత్నాలు చేయాలని లేని పక్షంలో కలెక్టర్లకు వినతి పత్రాలతో పాటు ఆందోళనలో పోరాటాలని రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థిని విద్యార్థులను సమీకరించి హాస్టల్లో సరైన విద్యని, మౌలిక, సదుపాయాలు కోసమై పోరాటాలకు కార్యాచరణ రూపొందిస్తామని హెచ్చరించారు. ఈ సర్వే కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్, జిల్లా నాయకులు శీలం శ్రీనివాస్, దేవర సంపత్, తుపాకుల సుధాకర్, శీలం జోష్న, విజయ, సుకర్ణ, శాంతి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో ముదిరాజ్‌లకు అన్యాయం

### -ముదిరాజు మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు బండి సారంగపాణి

పరకాల, జూలై 27, (ప్రభాతవార్త)
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తీవ్ర నిరాశపరిచిందని ముదిరాజు మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు బండి సారంగపాణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ముదిరాజ్ సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు బడ్జెట్‌లో పెద్దపీట వేస్తారని ఆశించామని... కానీ కేవలం రూ.50 వేల కోట్లు మాత్రమే కేటాయించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల జనాభాలో అత్యధికంగా ఉండి అత్యంత పేదరికంలో ఉన్న ముదిరాజ్‌ల సంక్షేమం, అభివృద్ధి కోసం ఈ నిధులు ఏ మాత్రం సరిపోవని తెలిపారు. రాష్ట్ర జనాభాలో 10 శాతానికి పైగా ముదిరాజ్ సమాజిక వర్గం ఉందని పలు సభలు, సమావేశాల్లో మాట్లాడిన సీఎం రేవంత్‌రెడ్డి బ్జెట్‌లో రూ.50వేల కోట్లు మాత్రమే కేటాయించి తీరని అన్యాయం చేశారని భావిస్తున్నామన్నారు. అనేక ఉద్యమాలు చేసి సుమారు రూ.1000 కోట్ల బడ్జెట్ కేటాయించాలని కోరు తుంటే... అందని ద్రాక్షలాగా తక్కువగా కేటాయించి ఈ వర్గాలను ప్రభుత్వం అవమాన పరిచిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆర్థిక మంత్రి బట్టివి క్రమార్కలు పునరాలోచించి రూ.1000 కోట్లు కేటాయించి ముదిరాజ్‌ల సమస్యలను పరిష్కరిస్తూ ఆత్మ గౌరవాన్ని నిలబెట్టాలని విజ్ఞప్తి చేశారు.



# నేరాలు-దారుణాలు

## కురుస్తున్న వర్షాల వల్ల నేలమట్టమైన ఇండ్లు

### అన్నారం గ్రామంలో కూలిన ముగ్గురి నివాసాలు

కాళేశ్వరం, జూలై 27, (ప్రభాతవార్త)
మహాదవపూర్ మండలం అన్నారం గ్రామానికి చెందిన ముల్కల లచ్చయ్య, మాధరి నర్సమ్మ, రెడ్డిపల్లి కిష్టయ్యలకు సంబంధించిన ఇండ్లు శుక్రవారం కురిసిన భారీ వర్షానికి కూలిపోయాయి కావున సంబంధిత అధికారులు వెంటనే పరిశీలించి నష్టపోయిన కుటుంబాలకు తగిన సహాయం చేయాలని అన్నారం మాజీ ఎంపిటిసి మంచినీళ్ల దుర్గయ్య కోరారు.



## సీనియర్ బాస్కెట్‌బాల్ జాతీయ క్రీడాకారుడి మృతి

మహబూబాబాద్,జూలై27,(ప్రభాతవార్త)



రిటైర్డ్ వ్యవసాయ అధికారి, సీనియర్ బాస్కెల్‌బాల్ జాతీయ క్రీడాకారుడు వెన్నం సత్యనారాయణరెడ్డి(72)శనివారం అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆయన క్రీడారంగంలో అనేకమందికి ఆదర్శంగా నిలిచారన్నారు. అంతేగాక వ్యవసాయ శాఖలో విధులు నిర్వర్తించిన సమయంలో అనేకమంది రైతులకు అవగాహన కల్పించి రైతులు ఆర్థికంగా బలోపేతం కావడానికి కృషిచేశారన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## అక్రమకేసులు పెట్టిన ఎస్ఐపై చర్యలు తీసుకోవాలి

దేవరుప్పుల, జూలై 27 (ప్రభాతవార్త) :
తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 7.3శాతం నిధులు కేటాయించారని ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను దగ్ధం చేశారని, ఈ క్రమంలో విద్యార్థిసంఘాల నాయకులు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేస్తూ ప్రయాణీకులను అడ్డుకున్నారని ఎస్ఐ శ్వేత ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డిడిగె సందీప్, ధర్మబిక్షంలపై కేసులు నమోదు చేయడం కక్షపూరితంగా పెట్టారని విద్యార్థి సంఘాల నాయకులు సుమ తెలిపారు. ప్రజాస్వామ్య బద్ధంగా విద్యార్థులకు బడ్జెట్ కేటాయింపులో తీవ్ర అన్యాయం జరిగిందని నిరసన తెలుపుతుంటే పోలీసులు కేసులు నమోదుచేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. తమ నిరసన వల్ల ఎవరికి ఇబ్బంది కలగలేదని, స్థానిక ఎస్‌హెచ్ఓకు ముందస్తు సమాచారం రెండుసార్లు అందించామని అన్నా కూడా కేసునమోదు చేశారన్నారు. విద్యార్థులకోసం న్యాయమైన డిమాండ్లకోసం నిరసన తెలుపుతుంటే పోలీసులు కేసులు నమోదు చేయడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. పోలీసులు అధికార పార్టీకి తొత్తుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.



# ములుగులో సిపిఆర్‌పై అవగాహన సదస్సు

### సిపిఆర్‌తో 50 శాతం మంది ప్రాణాలు కాపాడవచ్చు
### ములుగు డిఎంఅండ్‌హెచ్‌ఓ డా. అల్లెం అప్పయ్య

*ములుగు, జూలై 27, ప్రభాతవార్త :*

తెలంగాణ ప్రభుత్వ మెడికల్ అండ్ హెల్త్ ఫ్యామిటీ వెల్ఫేర్ కమీషనర్ కర్ణన్ ఆదేశాల మేరకు శనివారం కార్డియో పలమనేరి రిసోసియేషన్ అనగా పునర్జన్మ అవగాహన కార్యక్రమం ములుగు డిఎంఅండ్‌హెచ్‌ఓ డా. అప్పయ్య ఆధ్వర్యంలో మీటింగ్ హాల్లో నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమానికి ఇటీవలే మహాత్మ గాంధీ జనరల్ హాస్పిటల్ వరంగల్ సూప రిండెంట్ గా పనిచేసి బదిలీపై ములుగు మెడికల్ కాలేజ్‌కి వచ్చిన టువంటి ప్రొఫెసర్ డా. చంద్రశేఖర్ సిపిఆర్ పైన అవగాహన కల్పిం చడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ హృదయ స్పందన సిపిఆర్ రెండు నుండి ఏడు నిమిషాల వ్యవధి కాలంలో స్పృహ కోల్పోయిన ప్రతి వ్యక్తికి చేసినట్లయితే తప్పకుండా ఒక 50 శాతం ప్రాణా లను కాపాడవచ్చునని తెలిపారు. డిఎంఅండ్‌హెచ్‌ఓ డా. అప్పయ్య మాట్లా డుతూ ప్రపంచంలో 12 లక్షలు మరణాలు ఇదొక కారణం చేత ముఖ్యంగా రక్తం



ఆగిపోయి చనిపోతున్నారు. అనగా 50 శాతం మరణాలను ఆపవచ్చు అంటే దాదాపుగా ఆరు లక్షల ప్రాణాలను మన సిపిఆర్ అనే పద్ధతి ద్వారా కాపాడవచ్చు అని ఇది ప్రతి చదువుకున్న చదువు లేని వ్యక్తి కూడా చేసుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆఫీసర్లు, ఆరోగ్య శాఖ ప్రోగ్రాం ఆఫీసర్స్ డా. పవన్, డా. శ్రీకాంత్, డా. రవీందర్, డా. అన్నధీరులు మరియు ప్రొఫెసర్లు డా. చంద్రశేఖర్, డా. బిక్షపతి రావు లు పాల్గొన్నారు.

# అటవీ గ్రామాలు జలదిగ్బంధం

### -నిలిచిపోయిన రాకపోకలు...
### -పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు
### -నిత్యావసర సరుకులు లేక అలమటిస్తున్న జలదిగ్బంధమైన గ్రామాల ప్రజలు

*మహాముత్తారం, జూలై 27, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని పలు అటవీగ్రామాలు జలదిగ్బంధమయ్యాయి. ఎడతెరిపిద లేకుండా గత కొన్ని రోజుల నుండి కురుస్తున్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వాగులు, వంకలు పొంగిపోర్లి ప్రవహిస్తుండడంతో రవాణ వ్యవస్థ ఎక్కడికక్కడే స్తంభించిపోయింది. దీంతో అటవీ గ్రామాల ప్రజలు రవాణా సౌకర్యం లేక






నిత్యవసర సరుకులు లేక అలమటిస్తున్నారు. వారంపై చిలుకు వర్షాలు కురుస్తుండడంతో అటవీ గ్రామల ప్రజలు దిక్కుతోచని స్థితిలో అల్లాడి పోతున్నారు. అధికారులు లో లెవెల్ కాజ్వేల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచనలు చేసినా కానీ అడపా దడప ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఆహార విషయంలో మమ్మల్ని పట్టించుకునే నాధుడే లేడని జల దిగ్బంధంలో కూరుకుపోయిన అటవీ గ్రామల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా కానీ ఇలాగే వర్షాలు కురిస్తే జలదిగ్బంధంలో కూరుకు పోయిన అటవీ గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొ వడంతోపాటు ఆకలితో అలమటించగా తప్పడం లేదని అనిపిస్తుంది. కావున ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం, ప్రభుత్వం స్పందించి జలదిగ్బంధమైన అటవీ గ్రామాల ప్రజలకు ఆహారం, నిత్యవసర సరుకుల విషయమై వారికి చేయూతనివ్వాలని వేడుకుంటున్నారు.

# పారిశుధ్య నిర్వహణలో అలసత్వం సహించేది లేదు

### బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే
### ఇద్దరు ఎస్ఐలు ఇద్దరు జవాన్లకు షోకాజ్ నోటీసులు

*పోచమ్మ మైదాన్/ కార్పొరేషన్, జులై 27, ప్రభాతవార్త*

గ్రేటర్ వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధిలో పారిశుధ్య నిర్వహణలో అలసత్వాన్ని సహించేది లేదని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. శనివారం క్షేత్రస్థాయిలో పర్యటనలో భాగంగా శాని టేషన్, ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ సంబంధిత అంశాలను పరిశీ లించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఒకటో డివిజన్‌లోని పెగడపల్లి, ముచ్చర్ల, పలివేల్పుల విజయలక్ష్మి కాలనీతో పాటు కాకతీయ యూనివర్శిటీ ఫిల్టర్ బెడ్ ప్రాంతాల్లో పర్యటించి సమర్ధవంతంగా నిర్వహించుటకు సూచ నలు చేశారు. శానిటేషన్‌లో భాగంగా విధి నిర్వహణలో అలసత్వం వహించిన ఇద్దరు శానిటరీ ఇన్స్‌పెక్టర్లు ఇద్దరు జవానులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కమిషనర్ సిఎంహెచ్‌ను ఆదేశించారు. అనంతరం కమిషనర్ పారిశుధ్య సిబ్బంది అటెండెన్స్‌ను పరిశీలించి హాజరు వేసిన సిబ్బంది వారే అని నిర్ధారణ జరిపి రెండు రోజులుగా పారిశుధ్య సిబ్బంది నిర్వహించిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. హాజరు వేసిన సిబబ్బంది ఏయే





ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్నారో ఆయా ప్రాంతాలకు వెళ్లి ప్రస్తుతం నిర్వహిస్తున్న పనులు ఏమిటని అడిగి తెలుసుకున్నారు. ముచ్చర్ల ప్రాంతంలో అర్బన్ మలేరియా సిబ్బంది నిర్వహించే రోజువారి పనులను బయాలజిస్టును అడిగి తెలుసుకున్నారు. దోమల నివారణకు ఉపయోగించే పద్ధతులు ఏమిటని అడిగి తెలుసుకన్నారు. దీర్ఘకాలం నిల్వ ఉన్న నీటిలో ఆయిల్ బాల్స్ వేయడం జరుగుతుందని ప్రజలకు అవగాహన కల్పించడంలో భాగంగా ఇండ్లలో కూలర్లు, టైర్లు, కొబ్బరి చిప్పలలో నీరు నిల్వలేకుండా సూచనలు చేస్తున్నట్టు తెలిపారు. ఒకవేళ పాజిటివ్ కేసు నమోదు అయితే సంబంధిత ప్రాంతంలో గ్యాంగ్ వర్కు పనులు నిర్వహించి యుద్ధ ప్రాతిపదికన లార్వాలను అరికట్టడం జరుగుతుందన్నారు. మలాథియాన్ స్ప్రే చేస్తామని, ఫాగింగ్ చర్యలు చేపట్టి దోమలు వృద్ధి చెందకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇంజనీరింగ్ అధికారులు రోడ్లపై గుంతలు లేకుండా చర్యలు చేపట్టాలని, కాకతీయ యూనివర్శిటీ ఫిల్టర్ బెడ్‌ను ఆక స్మికంగా తనిఖీ చేసి సిబ్బంది అటెండెన్స్ పరిశీలించిన క్రమంలో సిబ్బంది షిఫ్టుల వారీగా విధులు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎస్సీ రాజయ్య, సిఎంహెచ్‌ఓ డాక్టర్ రాజేష్, బయాలజిస్టు మాధవరెడ్డి, సిటి ప్లానర్ వెంకన్న, డిప్యూటీ కమిష నర్ రవీందర్, ఎఈలు దొడ్డిపాటి హరికుమార్, రాగిశ్రీకాంత్, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు స్రవంతి, బాషా నాయక్, హెల్త్ అసిస్టెంటు మధుకర్ ఉన్నారు.

## మొక్కలు నాటి సంరక్షించడం ప్రతీ ఒక్కరి బాధ్యత

### - జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

*లింగాలఘణపురం, జూలై 27 ప్రభాతవార్త :*



మొక్కలు నాటడమే కాదని వాటిని సంరక్షించడం కూడా ప్రతీ ఒక్కరి బాధ్యత అని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ తెలిపారు. శనివారం లింగాలఘణపురం మండలం కళ్లెం గ్రామపంచాయతీ పరిధిలోగల టెక్స్‌టైల్ పార్కులో వనమహోత్స వ కార్యక్రమంలో భాగంగా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ మొక్కలను నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని, మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. మొక్కలు నాటడం వలన వర్షాలు విరివిగా కురుస్తాయని, దీంతో భూగర్భజలాలు కూడా పెరిగి రైతులు పంటలు పండించుకోవడానికి నీటి కొరత లేకుండా ఉంటుందన్నారు. అదేవిధంగా ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ మొగులప్ప, ఉద్యానవన శాఖ అధికారిని కెఆర్.లత, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఆర్‌పె వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి శిక్షణ

*హన్మకొండజిల్లా బ్యూరో- ప్రభాతవార్త:*




జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం వరంగల్ మీటింగ్ హాల్లో డాక్టర్ కె.వెంకట రమణ డిఎంహెచ్‌వో ఆధ్వర్యంలో నేడు సిపిఆర్ కార్డియోఫల్మనేరి రిసాసిటేషన్/పునర్జన్మపై వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందికి శిక్షణ నిర్వ హించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే.వెంకటరమణ మాట్లా డుతూ వాయు మార్గము, శ్వాసప్రసరణ, డిఫిబ్రిలేషన్, షాక్ మొద లగు వాటికి సిపిఆర్ చికిత్స చేసి ప్రాణాలను కాపాడవచ్చునని తెలిపారు. సిపిఆర్ చేయు విధానాము ప్రతి పౌరుడికి తెలిసి ఉండాలని అత్య వసర పరిస్థితుల్లో వ్యక్తి ప్రాణాన్ని కాపాడవచ్చునని తెలిపారు. డిప్యూటి డీఎంహెచ్‌వో డా.గోపాల్‌రావు మాట్లాడుతూ సిపిఆర్ చేయు విధా నము ప్రత్యక్షంగా చేసి ప్రతి ఒక్కరికి శిక్షన ఇవ్వడం జరిగిందని ముందుగా అపస్మారక స్థితికి చేరుకున్న వ్యక్తికి పండబెట్టి గుండె ఆగిపోయినప్పుడు మెదడుకు ఇతర ముఖ్య అవయాలకు రక్తప్రసరణ చేరడానికి అసమర్థంగా గుండె కొట్టుకు న్నప్పుడు పలుసు రేటు ఆగిపోయినప్పుడు వెంటనే అతని శ్వాసను పరీక్షించి అతనికి సిపిఆర్ టెక్నికల్ ద్వారా ప్రాణాన్ని కాపడవచ్చునని అది చేయు విధానమును వివరించి చెప్పడం జరిగిందని శిక్షణకు హాజరై వైద్యాధి కారులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు సిఆర్ చేయు విధానం చేసి చూపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎంహెచ్‌వో డా.గోపాల్‌రావు, ప్రోగ్రాం అధికారి డాక్టర్ పద్మశ్రీ, వైద్యాధికారులు డిప్యూటి డెమో అనిల్‌కుమార్, ఎస్‌వో విజయలక్ష్మి, డిపివో అర్చన ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పీఆర్టీయుతోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం

*శాయంపేట, జులై 27, ప్రభాతవార్త*

పిఆర్‌టియుతోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మందల తిరుపతిరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంతో పాటు మాందారిపేట, పత్తిపాక, ప్రగతిసింగారం, నేరేడు పల్లి పాఠశాలల్లో పిఆర్టియు టిఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పలిత శ్రీహరి, మండల ఉపాధ్యక్షులు తోట రాజ, యుగేందర్, ప్రధాన కార్యదర్శి బానోతు సుధాకర్‌రాథోడ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు తిరునహరి శ్రీనివాస్, రాష్ట్ర మహిళా కార్యదర్శి కే.సంధ్య, గుర్రం రాజు, రాయిని సుధాకర్, గంగాధర రాజు, శేఖర్, బాబు, సురేందర్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.